# భారత్ శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి : 20 | సంచిక : 233 | హైదరాబాద్ | ఆదివారం 08-03-2026 | పేజీలు : 12 వెల : రూ. 1.00


## కలకత్తా ఐఐఎం పాలకమండలి చైర్మన్‌గా జగదీశ్‌కుమార్

(ఢిల్లీ)

కలకత్తా ఐఐఎం బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్‌గా మామిడాల జగదీశ్‌కుమార్ నియమితులయ్యారు. ఆయన నాలుగేళ్లపాటు కానీ, 70 ఏళ్ల వయోపరిమితి వచ్చేవరకు కానీ ఈ పదవిలో ఉంటారు. ఈయన ఇదివరకు యూజీసీ చైర్మన్‌గా, ఢిల్లీ జేఎన్‌యూ వైస్ ఛాన్సలర్‌గా, ఢిల్లీ ఐఐటీలో ప్రొఫెసర్‌గా సేవలందించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ కూడా ప్రకటించింది. జగదీశ్ స్వస్థలం నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం మామిడాల. ఐఐఎం పాలన వ్యవహారాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునే ఉన్నత వేదిక బోర్డ్ ఆఫ్ గవర్నర్స్. సంస్థకు సంబంధించిన విధానాల రూపకల్పన, ఆర్థికపరమైన అనుమతులు ఇవ్వడంలో దీనిదే తుది నిర్ణయం. ఇందులో పారిశ్రామికవేత్తలు, ప్రఖ్యాత విద్యావేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

## తెలంగాణ అభివృద్ధిపై డెలావేర్ గవర్నర్ ప్రశంసలు..

### సీఎం రేవంత్ రెడ్డితో మాట్ మేయర్ కీలక భేటీ



(హైదరాబాద్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెరికాలోని డెలావేర్ రాష్ట్ర గవర్నర్ మాట్ మేయర్ ఇవాళ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో తెలంగాణ, డెలావేర్ రాష్ట్రాల మధ్య భవిష్యత్తులో కొనసాగాల్సిన ద్వైపాక్షిక సంబంధాలు, పలు రంగాల్లో పరస్పర సహకారంపై సుదీర్ఘంగా చర్చించారు. సీఎంతో పాటు కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డెలావేర్ ఫస్ట్ లేడీ లారెన్ మేయర్తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ భేటీలో భాగంగా ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించే యూనివర్సల్ హెల్త్ కేర్ విధానాలపై చర్చించారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆధునిక బోధనా పద్ధతుల అమలుపై డిస్కస్ చేశారు. సాంకేతిక యుగంలో సమాచార భద్రత, డేటా ప్రొటెక్షన్ చట్టాలపై ఇద్దరూ తమ అభిప్రాయాలు పంచుకున్నారు. డెలావేర్ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం అమలు చేసిన గృహ నిర్మాణ పథకాలు, రుణమాఫీ వంటి అంశాలను గవర్నర్ సీఎంకు వివరించారు.

**సీఎం రేవంత్‌కు ఆహ్వానం..** తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని గవర్నర్ మాట్ మేయర్ అభినందించారు. ఇదే క్రమంలో తెలంగాణ ప్రతినిధుల బృందంతో కలిసి డెలావేర్ రాష్ట్రానికి పర్యటనకు రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా ఆహ్వానించారు. రెండు రాష్ట్రాల మధ్య ఆర్థిక, సాంకేతిక బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## చట్టాలు చేస్తేనే ప్రభుత్వాల బాధ్యత తీరదు..

### 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

(హైదరాబాద్)

మహిళల రక్షణ, అభ్యున్నతి కోసం కేవలం చట్టాలు చేస్తే సరిపోదని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ప్రభుత్వాల బాధ్యత నెరవేరుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో నిర్వహించిన 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతపై సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అందుకే తమ ప్రభుత్వం మహిళల ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు శక్తిమేర పదవులను కట్టబెట్టడమే కాకుండా, ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరు మీదే అందిస్తున్నామని ఆయన గుర్తు చేశారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు..** మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రేవంత్ రెడ్డి వివరించారు. హైటెక్ సిటీ వంటి ఖరీదైన ప్రాంతం పక్కనే మహిళా ఉత్పత్తుల విక్రయం కోసం 'ఇందిరా మహిళా స్టాల్స్'కు స్థలం కేటాయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా గ్రామీణ మహిళల



ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, వారి ఉత్పత్తులను ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ద్వారా విక్రయించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కేవలం ఉచిత ప్రయాణమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీలో 1000 బస్సులను నడిపిస్తూ వారిని వ్యాపార భాగస్వాములుగా మార్చామన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడంలో మహిళల కృషి ఎంతో ఉందని సీఎం కొనియాడారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వారికి అన్ని వేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## భారీగా పెరిగిన వంట గ్యాస్ ధరలు..



(హైదరాబాద్)

దేశంలో వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ.115 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. దీంతో హైదరాబాద్‌లో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.965కి చేరింది. ఉజ్వల్ పథకం ద్వారా అందించే సిలిండర్ ధరల్లో మార్పు లేదని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలోనే ధరలు పెరిగినట్లు తెలుస్తోంది.

ప్రధాన నగరాల్లో కొత్త ధరలు ఇలా..

(గృహ వినియోగ సిలిండర్..14.2కేజీ)

ఢిల్లీ – రూ.913, ముంబయి – రూ 912.50, కోల్‌కతా – రూ. 939, చెన్నై – రూ.928.50

**వాణిజ్య సిలిండర్ ధరలు ఇవి (19కేజీ)..**

ఢిల్లీ – రూ.1883, ముంబయి – రూ.1835,
కోల్‌కతా – రూ.1990, చెన్నై – రూ.2043

పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఇంధన లభ్యతపై ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై ఇటీవల కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి హర్దీప్‌సింగ్ పురి స్పందించారు. "పౌరులకు అందుబాటు ధరలో ఇంధన లభ్యత ఉండేలా చూడటం మా తొలి ప్రాధాన్యత. దేశంలో ఎలాంటి కొరతా లేదు. దీనిపై ఆందోళన చెందాల్సిన పనిలేదు" అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దేశంలో పెట్రోల్, డీజిల్ కొరతపై నెట్టింట్లో చక్కర్లు కొడుతున్న సమాచారాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కూడా తోసిపుచ్చింది. ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్‌పీజీ విషయంలో భారత్ సౌకర్యవంతమైన స్థితిలోనే ఉందని ప్రభుత్వ వర్గాలు భరోసా ఇచ్చాయి. హర్మూజ్ అంతరాయాల వేళ వేర్వేరు సోర్సుల నుంచి దేశానికి భారీ స్థాయిలో ఇంధనం లభ్యమవుతోందని పేర్కొన్నాయి.

## లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు

(హైదరాబాద్)

మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో లొంగిపోయారు. మొత్తం 4 బస్సుల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుకున్న మావోయిస్టులు మొత్తం 124 ఆయుధాలను అప్పగించారు. లొంగిపోయిన వారిలో 125 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారుకాగా.. నలుగురు తెలంగాణ, ఒకరు ఏపీకి చెందిన వారున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన సూచన మేరకు మావోయిస్టులు ఒక్కొక్కరుగా లొంగిపోతున్నట్లు డీజీపీ తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు




స్టేట్ కమిటీ, 10మంది డివిజినల్ కమిటీ, 40మంది ఏరియా కమిటీ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి గన్‌మెన్లు ఉన్నారు. వారితోపాటు మావోయిస్టు పార్టీలోని కంప్యూటర్ సిగ్నల్ ఆపరేటర్లు, పీఎల్‌జీఏకు చెందిన బెటాలియన్ లొంగిపోయింది.

## హర్మూజ్ జలసంధి వద్ద యూఎస్ బలగాల కోసం వెయిటింగ్ : ఐఆర్‌జీసీ

(ఢిల్లీ)

అమెరికాకు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ గట్టి హెచ్చరికలు చేసింది. చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద యూఎస్ దళాలను ఎదుర్కొనేందుకు వేచిచూస్తున్నట్లు పేర్కొంది. జలసంధి మీదుగా చమురు నౌకలకు రక్షణగా వెళ్లేందుకు తమ దళాలు సిద్ధమవుతున్నాయని అమెరికా ఇంధన మంత్రి క్రిస్ రైట్ ప్రకటించారు. దీనికి స్పందిస్తూ ఐఆర్‌జీసీ ఈ హెచ్చరికలు చేసింది.

ఐఆర్‌జీసీ ప్రతినిధి అలీ మహ్మద్ నైని మీడియాతో మాట్లాడుతూ.. అగ్రరాజ్యం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు.. 1987లో సూపర్ ట్యాంకర్ బ్రిడ్జ్‌టన్‌కు జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. దీంతో పాటు ఇటీవల ఆ దేశ చమురు ట్యాంకర్లను కూడా తాము లక్ష్యంగా చేసుకున్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. 1987లో కువైట్‌కు చెందిన బ్రిడ్జ్‌టన్ ట్యాంకర్ పర్షియన్ గల్ఫ్ మీదుగా వెళ్తుండగా.. నాటి ఉద్రిక్తతల దృష్ట్యా యూఎస్ నౌకాదళం ఆ నౌకకు రక్షణ కల్పించింది. అయితే, నాడు ఆ నౌకను ఐఆర్‌జీసీ లక్ష్యంగా చేసుకుంది. ఫార్సీ దీవుల సమీపంలో నౌక వెళ్లే మార్గంలో నీటి అడుగున పేలుడు పదార్థాలను ఉంచి దాడి చేసింది. ఈ ఘటనలో నౌక దెబ్బతిన్నప్పటికీ.. తన ప్రయాణాన్ని కొనసాగించి గమ్యస్థానాన్ని చేరుకుంది. ఇక, పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగుతోంది. అమెరికా– ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇటీవల ఇరాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఇంధన సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఈ క్రమంలో జలసంధి మీదుగా చమురు రవాణాకు అంతరాయం లేకుండా చూసుకునేందుకు అవసరమైతే తమ నౌకాదళంతో వాణిజ్య నౌకలకు రక్షణ కల్పిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు.

## దేశవ్యాప్తంగా ఎండల సెగ

### 12 రాష్ట్రాలకు 'హీట్ వేవ్' హెచ్చరికలు జారీ చేసిన ఐఎండి

(హైదరాబాద్)

ఈ సంవత్సరం వర్షాలతో పాటు, చలి, ఎండలు అధికంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ ముందే అంచనా వేసింది. ఇందుకు అనుగుణంగా వర్షాలు, చలి తీవ్రత అధికంగా కనిపించింది. తాజాగా ఎండలు సైతం మార్చి మొదటి వారంలోనే చుక్కలు చూపిస్తున్నాయి. ఉదయం 8 గంటలకే సూర్యప్రతాపం చూపిస్తుండటంలో బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. మార్చి నెలలోనే ఎండల తీవ్రత పెరగనుందని, దేశంలోని సుమారు 12 రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పసిఫిక్ మహాసముద్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈసారి వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు వెల్లడించారు.

ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో మార్చి నుంచి మే వరకు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుండి 5 డిగ్రీలు అదనంగా నమోదయ్యే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. వడగాల్పుల




ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తగినన్ని నీళ్లు తాగుతూ డీహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్త పడాలని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు ఎండల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. రాబోయే 3 రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని వాతావరణ శాఖ సూచించింది.

## ఖతార్‌లో 'హయ్యా ఏ1' వీసాదారులకు.. భారత్ ఎంబసీ అడ్వైజరీ..

(ఢిల్లీ)

అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణల వేళ.. పశ్చిమాసియా దేశాల్లో చిక్కుకున్న భారతీయుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో ఖతార్‌లోని భారత ఎంబసీ కీలక అడ్వైజరీ జారీ చేసింది. 'హయ్యా ఏ1 (టూరిస్ట్)' వీసాదారులు, తాత్కాలిక వీసా కలిగిన భారత పౌరులు వెంటనే తాము షేర్ చేసిన లింక్‌లో వివరాలు నింపాలని ఎంబసీ సూచించింది. ఈ దేశంలో ఎంతమంది భారతీయులు చిక్కుకుపోయారో తెలుసుకోవడానికి, వారికి సహాయం అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. హయ్యా ఏ1 వీసా.. ఖతార్‌లో పర్యటించాలనుకునేవారికి ఇచ్చే సింగిల్ ఎంట్రీ ఎలక్ట్రానిక్ వీసా. దీనిని 'హయ్యా వెబ్‌సైట్' లేక 'హయ్యా టు ఖతార్ యాప్'లో దరఖాస్తు చేసుకుంటారు. ఒకసారి ఈ వీసాను పొందినవారు గడువు ముగిసిన తర్వాత మరో 30 రోజులు పొడిగించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా.. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న మొదలైన ఘర్షణల కారణంగా ఖతార్



నుంచి బయల్దేరాల్సిన విమానాలు రద్దయిన సంగతి తెలిసిందే. దీంతో అనేక మంది భారతీయులు ఆ దేశంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే గల్ఫ్ దేశాల సహకారంతో భారత ప్రభుత్వం కొన్ని ప్రత్యేక విమాన సర్వీసులు నడిపి అక్కడ చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకొస్తోంది.




## సంపాదకీయం

### పెట్రో భయాలు!

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. చర్చలు జరుగుతున్న వేళ అనూహ్యంగా అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి ప్రస్తుతం గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) దేశాలంతటా వ్యాపించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది.

జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, మంగళవారానికి పది డాలర్లపైన పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున నలభై లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది.

ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల (2 బిలియన్ డాలర్లు) అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలు దువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగ వచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్త మవుతున్నాయి. బుధవారం నాడు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందుచూపునకు నిదర్శనం.

ఈ పరిణామాల నేపథ్యంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అమెరికా ఒత్తిడికి లొంగి, తక్కువ ధరకు లభించే రష్యా చమురు దిగుమతులను భారీగా తగ్గించేందుకు అంగీకరించిన విషయం తెలిసిందే. దీంతో రష్యా నుండి రోజుకు సుమారు 20 లక్షల బ్యారెళ్ల మేరకు వచ్చే దిగుమతులు 10 లక్షల బ్యారెళ్లకు తగ్గాయి. అమెరికాకు ఇచ్చిన హామీ ప్రకారం రానున్న రోజుల్లో దీన్ని మరింతగా తగ్గించాల్సి ఉంది. ఈ నిర్ణయంపై అప్పట్లో ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తినా కేంద్రం పట్టించుకోలేదు. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మనదేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

నలభై రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రోధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి.

# ఉద్యోగాలకు ఎసరు పెడుతున్న విద్యుత్ బస్సులు..



విద్యుత్‌బస్‌ల వల్ల ఆర్టీసి రక్షణ, కార్మికులకు, ఉద్యోగులకు ఎసరు వస్తుందని, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు కోసం ఐక్య పోరాటం జరగాల్సిన అవసరం వుందని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) చెపుతూనే వస్తున్నది. అనుకున్నట్టే ఫిబ్రవరి 6న హైదరాబాద్ రీజనల్ మేనేజరు విడుదల చేసిన లేఖ నెం. (జు3/332(1)/2025- ఎ=, తేదీ:6.1.2026) ఆ విషయాన్ని మరింత ధృవీకరిస్తుంది. వారి రీజియన్ లో 45 విద్యుత్ బస్‌లు నడుపుతున్నామని, కాబట్టి 2024 షెడ్యూల్స్ ప్రకారం వున్న మెకానిక్‌లలో అరవై మంది అదనంగా వున్నారని, వారిని కండక్టర్స్, డ్రైవర్స్‌గా రీ-క్యాటగిరైజేషన్ చేస్తామని, వారి వద్ద నుండి అనుమతి పత్రాలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొంది.

విద్యుత్ బస్‌ల సంస్థ ఓలెక్ట్రా కంపెనీకి టిజిఎస్ ఆర్టీసి యాజమాన్యానికి 1085 విద్యుత్‌బస్‌ల కోసం 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' (దీని విలువ రూ.1800 కోట్లు) ఇచ్చారని, ఇరవై నెలల పరిధిలో ఆ సంస్థ విద్యుత్ బస్‌లను అందిస్తుందని ఓలెక్ట్రా కంపెనీ ప్రకటించింది. 45 బస్‌లు వస్తేనే అరవై మంది మెకానిక్‌లు అదనపు సిబ్బందిగా తేలితే, 1085 బస్‌లు వస్తే మెకానిక్‌లు, డ్రైవర్లు ఎంతమంది ఉద్యోగాలకు ఎసరు వస్తుందో ఊహిస్తేనే ఆందోళన కలుగుతుంది. విద్యుత్ బస్‌ల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్, ఆర్టీసిలే నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్), టిఎస్‌ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్)లు డిమాండు చేశాయి. తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ 10న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించినప్పటి నుంచి రోజూ ఈ విషయంలో ప్రభుత్వం చేస్తున్న మార్పులు, ఆర్టీసిలపై వాటి ప్రభావం, కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంపై, ఆర్టీసి పరిరక్షణకు వస్తున్న ప్రమాదాన్ని ఎప్పటికప్పుడూ కార్మికులు, ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాయి.

సమస్యపై లోతుగా అధ్యయనం చేసిన తర్వాత విద్యుత్ బస్‌ల విధానానికి ప్రత్యామ్నాయాలను ముందుకు తెస్తూ 2025 సెప్టెంబర్ 12న దేశవ్యాప్తంగా "ఘుజవ ౹ఘు ఘుఎ" గా పాటించాయి.. దీనిపై కార్యాచరణను నిర్ణయించడానికి గాను 2025 నవంబర్ 23న చెన్నై నగరంలో జాతీయ సదస్సు నిర్వహించాయి. ఇదే సమస్యపైన 2026 జనవరి 22న డిమాండ్స్ డేని పాటించాయి. హైదరాబాద్ రీజియన్‌లో మెకానిక్‌ల రీ- క్యాటగిరైజేషన్‌ను ఆపాలని, విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేసి ఆర్టీసిలకు ఇవ్వాలని 2026 ఫిబ్రవరి 17న డిమాండ్స్ డేని చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 2026 ఫిబ్రవరి 12న జరిగిన సమ్మెలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు సంపూర్ణంగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానంలో మార్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయకపోగా, ప్రయివేటు విద్యుత్ బస్‌ల విధానాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యుత్ బస్‌లను సమకూర్చుకొంటున్నది. ఈ విధానంలో మార్పు జరగకుండా, ఆర్టీసిలు తమ మనుగడ సాగించడం కష్టం. అలాగే ఉద్యోగులకు కూడా ముప్పు వస్తుంది. కాబట్టి ఈ విద్యుత్ బస్‌ల విధానంలో మార్పు కోసం ఆర్టీసిలోని అన్ని కార్మిక సంఘాలు సమైక్య ఆందోళనకు ముందుకు రావాల్సి వుంటుంది.

అసలు ఈ విద్యుత్‌బస్‌ల పథకంలో ఏం వున్నాయో చూద్దాం. భారతదేశంలో కాలుష్య నియంత్రణ కేవలం ఆర్టీసి బస్‌ల స్థానంలో విద్యుత్‌బస్‌లను తీసుకొని రావడం వల్లనే సాధ్యమవుతుందని ప్రజలను నమ్మించేలాగా ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నాయి. దేశంలో మొత్తం వాహనాలు 42 కోట్లు వుంటే, అందులో ద్విచక్ర వాహనాలు 30 కోట్లు, కార్లు, జీపులు ఐదు కోట్లు, లారీలు, బస్‌లు వంటివి ఏడు కోట్లు వున్నాయి. నిటి ఆయోగ్ లెక్కల ప్రకారం అందులో ఆర్టీసి బస్‌లు వున్నది కేవలం 1,40,000 మాత్రమే ప్రభుత్వం నిజంగా పర్యావరణాన్ని రక్షించాలనుకున్న, కర్బన్ ఉద్గారాలను తగ్గించాలనుకున్న కూడా వ్యక్తిగత వాహనాలు తగ్గించి ప్రజారవాణాను అభివృద్ధి చేయాలి. నిటి ఆయోగ్ లెక్కల ప్రకారమే భారతదేశంలో తక్షణ అవసరంగా 8 లక్షల బస్‌లు కావాలి. కానీ భారతదేశంలోని వాహనాలలో 0.033శాతం మాత్రమే ఆర్టీసి బస్‌లు వున్నాయి. ఎనిమిది లక్షల బస్‌లు తీసుకొచ్చినా 0.190శాతం మాత్రమే వుంటాయి. కానీ, పాలకులు ఆర్టీసిల విస్తరణను అడ్డుకున్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణ పేరున ఆర్టీసిలను ప్రయివేటు కార్పొరేట్లకు కట్టబెడ్తూ, ఆర్టీసిలను నిర్వీర్యం చేస్తున్నాయి.

విద్యుత్ బస్‌ల ప్రస్థానం

2015 పారిస్ సదస్సు అనంతరం భారతదేశంలో విద్యుత్ బస్‌ల విధానం 2015లోనే ప్రకటించారు. ఫాస్టర్ అడాప్షన్ ఆఫ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ (హైబ్రిడ్) ఎలక్ట్రికల్ ఎహికల్స్-1

1)ను ముందుకు తెచ్చారు. ఈ పథకం ఏప్రిల్ 2015 నుండి మార్చి 2019 వరకు వుంది. 1 ఏప్రిల్ 2019 నుండి 31మార్చి 2024 వరకు FAME-2 ను ముందుకు తెచ్చారు. ఇది కూడా ఝుజూవఞ మోడల్ సబ్సిడీని ఇచ్చారు. అత్యధికంగా 55 లక్షల సబ్సిడీని ఇచ్చారు. ఆ తర్వాత 'నేషనల్ ఎలక్ట్రికల్ బస్ ప్రోగ్రాం' విధాన ప్రకటన చేశారు. అప్పటి వరకు వున్న క్యాపిటల్ సబ్సిడీని కాస్తా "ఉజూవఞ మోడల్" ఆపరేషనల్ సబ్సిడీలను ముందుకు తెచ్చారు.దీన్ని సవరించి "పిఎమ్ -- ఈ బస్ సేవా" పథకాన్ని ముందుకు తెచ్చారు. ఆగస్టు -- 2025 నాటికి 7,293 బస్‌లు ఈ పథకం క్రింద శాంక్షన్ అయ్యాయి. మొత్తం పథకాన్ని జి.సి.సి. (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) అయినందున పేమెంట్ గ్యారెంటీ కోసం 'పేమెంట్ స్కీం'ను కూడా ముందుకు తెచ్చి 3795 కోట్లు కేటాయించారు.

పిఎమ్ ఎలక్ట్రిక్ డ్రైవ్ రివల్యూషన్ ఇన్ ఇన్నోవేటివ్ వెహికిల్ ఎన్‌హాన్స్‌మెంట్ స్కీంను ముందుకు తెచ్చారు.10,900 కోట్లతో ముందుకు తెచ్చిన ఈ పథకం అక్టోబర్ 2024 నుండి 31మార్చి2026 వరకు అమలులో వుంటుంది. ప్రధానంగా చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనపై దృష్టి పెట్టారు. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు ఇన్సెంటివ్‌లు చెల్లింపుకు 3679 కోట్లు కేటాయించారు. 7391 కోట్లతో 14,028 విద్యుత్ బస్‌లకు నలభై లక్షల పైన జనాభా కలిగిన నగరాలలో అమలు చేస్తారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ బస్‌ల పథకాలన్నీ కూడా గ్రాస్‌కాస్ట్ కాంట్రాక్ట్ (జిసిసి) పద్ధతిలో వుంటాయి. బస్‌ల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్ అన్ని ప్రయివేటు కార్పొరేట్ కంపెనీలే చూస్తాయి. ఆర్టీసిలకు ఎటువంటి పాత్ర వుండదు. కేవలం బస్‌లు నడిచే రూట్ నిర్ణయించడం, ఆ బస్‌లో టిక్కెట్ల ఆధారంగా ఆదాయం తెప్పించుకోవడం, చేసిన ఒప్పందం ప్రకారం (ఆదాయంతో సంబంధం లేకుండా) ప్రతి నెలా ఆ విద్యుత్ బస్‌ల కంపెనీకి డబ్బులు చెల్లించడం మాత్రమే చేయాలి.

చేసుకొన్న ఒప్పందం ప్రకారం ఆ బస్‌ను తిప్పినా, తిప్పకపోయినా, ఆర్టీసి యాజమాన్య కారణాలతో కాన్సిల్ చేస్తే కూడా ఆ బస్ తిరిగినట్లు భావించి, ఆ డబ్బులు చెల్లించాల్సి వుంటుంది. అలాగే మౌలిక వసతుల కల్పన బాధ్యత ఆర్టీసి యాజమాన్యానిదే. హైదరాబాద్ నగర అనుభవం చూస్తే (పెంచిన మౌలిక వసతుల సెస్) రోజుకి సుమారు యాభై లక్షలు ప్రజలపై భారం పెడ్తున్నది. ఇది భవిష్యత్‌లో మరింత పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఆటోకాంపోనెంట్‌పై ఇచ్చే ఇన్సెంటివ్ -- 25,958 కోట్లు, ఎ.సి.సి. బ్యాటరీల ఇన్సెంటివ్ -- 18 వేల కోట్లు ప్రకటించారు. మొత్తం ఇప్పటి వరకు విద్యుత్ బస్‌ల పథకాల అమలు కోసం కేంద్ర ప్రభ్వుం 1,11,651 కోట్లు ఖర్చు చేసింది. ప్రయివేట్ ఆపరేటర్స్‌కు రెవెన్యూ రిస్క్ లేకుండా చేయడానికి మొత్తం పథకాలన్నీ కూడా 'గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్' (జిసిసి) పద్ధతిలో తెచ్చారు.

ప్రతి రంగంలోను వస్తున్న నూతన టెక్నాలజీని సీఐటీయూ ఆహ్వానిస్తున్నది తప్ప వ్యతిరేకించదు. ఏ కొత్త ఆవిష్కరణ అయినా ఉపాధిని పెంచేదిగా వుండాలి. అలాగే అప్పటికే వున్నవి నైపుణ్యం పెరిగేందుకు ఉపయోగపడాలి. ఉన్న కార్మికులు వుండటంతో పాటు కొత్త ఉద్యోగాల కల్పన జరగాలి. కానీ, విద్యుత్‌బస్‌ల స్కీం అమలులో ఆర్టీసిలకు ఎటువంటి ప్రాధాన్యత లేకుండా చేసి కేవలం దేశీయ/ అంతర్జాతీయంగా ప్రయివేటు పెట్టుబడిదారులకు లాభాల గ్యారెంటీ చేయడంతో పాటు మొత్తం ప్రజా రవాణా సంస్థలను వారికి అప్పచెప్పడాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ వ్యతిరేకిస్తున్నది. ఆ పద్ధతిని మార్చాలని డిమాండ్ చేస్తున్నది. అలాగే విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన పేరుతో ఆర్టీసిలకు ఉన్న భూములను ప్రయివేటు సంస్థలకు అప్పచెప్పడాన్ని తప్పని చెబుతున్నది.

ఇటీవల తమిళనాడులో 5 డిపోలు, ఆంధ్రప్రదేశ్‌లో 19 డిపోలు పూర్తిగా ప్రయివేటు విద్యుత్‌బస్‌ల సంస్థలకు అప్పచెప్పాలని నిర్ణయం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ఆటంకాల నేపథ్యంలో కూడా ఏపీఎస్‌ఆర్టీసిలో 1800 ఎకరాల భూమి, టిజీఎస్‌ఆర్టీసిలో 1429 ఎకరాల భూమి ఆర్టీసిల వద్ద వుంది. ఈ భూమి ఏ పేరుతో ప్రయి వేటు వారి చేతుల్లోకిపోయినా భవిష్యత్‌లో ప్రజల అవసరాల మేరకు ఆర్టీసిని విస్తరించడం కానీ, కొత్త బస్‌డిపోల ఏర్పాటు సాధ్యం కాదు. ఎందుకంటే, భూమి ప్రకృతి ఇచ్చింది తప్ప, మనం సృష్టించగలిగినది కాదు. అలాగే మరో సమస్య కార్మికుల ఉపాధి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించినట్లు మొత్తం బస్‌లు విద్యుత్‌బస్‌లు అమలులోకి వస్తే, ఇప్పుడు ఆర్టీసిలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగాలుండవు. ఏదో ఒక పేరుతో కొంత మంది సర్దుబాటు అయినా తొంభైశాతం మంది ఆర్టీసి కార్మికులు ఉద్యోగాలు కోల్పోవలసివస్తుంది. అందుకని ఈ పథకంలో మార్పు లు చేసి ఆర్టీసిలకు అన్నిరకాల అవకాశాలివ్వాలని కోరుతోంది.

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యుత్‌బస్‌ల పథకంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నది. ప్రయివేటు కార్పొరేట్లకు ఇచ్చే సబ్సిడీలు ఆర్టీసిలకు ఇచ్చి, ఆర్టీసిలే నేరుగా విద్యుత్ బస్‌ల కొనుగోలు చేసేందుకు విధాన మార్పు చేయాలి. అలాగే ఆ బస్‌ల కొనుగోలుకు అవసరమైన నిధులను ప్రభుత్వమే సమకూర్చాలి. ఆర్టీసి బస్‌ల ఆపరేషన్ ఖర్చుకు, వస్తున్న ఆదాయంకు మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్) ను ప్రభుత్వం చెల్లించాలి. ఆర్టీసి విస్తరించేందుకు ప్రభుత్వం నిధులు సమకూర్చాలి. అలాగే రాష్ట్రంలో తిరుగుతున్న ప్రయివేటు/ వ్యక్తిగత వాహనాలను నియంత్రించి, ప్రజా రవాణాలో వెళ్లేలా ప్రోత్సహించేందుకు పథకాలు ముందుకు తేవాలి.

అందుకు వీలుగా బస్‌ల సంఖ్యను పెంచాలి. రాజ్యాంగం ప్రకారం 'రవాణా' అనేది ఉమ్మడి జాబితాలో వుంది. ఇప్పటివరకు అవసరాల ప్రాతిపదికన రూట్లు విస్తరణ, బస్‌ల విస్తరణ అనేవి ఆయా ఆర్టీసిల (రాష్ట్ర ప్రభుత్వ) చేతుల్లో వుంటాయి. కానీ, ఎం.వి.యాక్ట్ సవరణ -- 2019, విద్యుత్ బస్‌ల విధానంతో మొత్తం రాష్ట్రాల హక్కులను కేంద్రం తనకు దాఖలు పర్చుకుంటుంది. ఇది భారత రాజ్యాంగానికి వ్యతిరేకమైన చర్య. కాబట్టి, ఈ విద్యుత్ బస్‌ల విధానంలో ఖచ్చితంగా మార్పులు చేసి, ఆర్టీసిలకు అవకాశం కల్పించాలి. అందుకోసం అందరూ సమైక్యంగా పోరాటాల్లోకి రావాల్సి వుంది.

## కూల్చివేతలపై తీవ్రమవుతున్న విమర్శలు

(నల్గొండ)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రస్తుతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవం వంటి ఉన్నత లక్ష్యాలతో మొదలైన ఈ ప్రస్థానం, క్షేత్రస్థాయిలో అమలు తీరు, ప్రతిపక్షాల వ్యూహాల వల్ల ప్రభుత్వానికి ప్రతికూలంగా మారుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తొలుత హైడ్రా ద్వారా హైదరాబాద్‌లోని చెరువుల ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రశంసలు పొందింది. అయితే, ఆ తర్వాత పలు విమర్శలు ఎదుర్కొంది. తాజాగా ఖమ్మం జిల్లాలో ఆక్రమణల తొలగింపు, ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం చేపడతారని ప్రచారం జరుగుతున్న కూల్చివేతలు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. ఆక్రమణలు తొలగించడం చట్టబద్ధమే అయినప్పటికీ, బాధితుల ఆవేదనను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలమవుతున్నాయి. పేదల ఇళ్లను కూల్చుతున్నారు అనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లడం కాంగ్రెస్ వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది.ఏ ప్రభుత్వానికైనా ఆక్రమణల తొలగింపు అనేది కత్తిమీద సాము వంటిది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రభుత్వం చెబుతున్నా, మానవీయ కోణాన్ని విస్మరించడం వల్ల సామాన్యుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగితే, అది దీర్ఘకాలంలో ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుంది.

ఖమ్మంలోనూ, హైదరాబాద్ మూసీ తీరంలోనూ బాధితుల నిరసనలు ఉధృతం కావడం, వారికి ప్రతిపక్ష నేతలు అండగా నిలవడం ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్లుగా ఉంది. అంటే, ప్రభుత్వం చేస్తున్న పని కంటే దానిపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారమే ఎక్కువగా వినిపిస్తోంది. ప్రభుత్వం తన ఉద్దేశాలను ప్రజలకు స్పష్టంగా వివరించడంలో వెనుకబడిందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. కూల్చివేతలకు ముందే పునరావాస ప్యాకేజీలను ప్రకటించి, ప్రజలతో మమేకమై ఉంటే ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదు. కానీ, యంత్రాలతో నేరుగా రంగంలోకి దిగడం వల్ల ప్రతిపక్షాలకు ప్రభుత్వం అస్త్రాలను అందించినట్లయింది. ప్రభుత్వ యంత్రాంగం , రాజకీయ విభాగం మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు కేవలం నిబంధనల ప్రకారమే వెళ్తారు, కానీ రాజకీయ నేతలు ప్రజల నాడిని పట్టుకోవాలి. మూసీ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం కంటే, కూల్చివేతల వార్తలే ఎక్కువగా హైలైట్ అవ్వడం ప్రభుత్వ వైఫల్యమే. ముందుముందు కీలక ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకోవాలి. కేవలం కూల్చివేతలు అనే ముద్ర పడకుండా, పునర్నిర్మాణం, సుందరీకరణ అనే సానుకూల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా మెరుగైన పరిహారం ఇచ్చి, వారిని ఒప్పించిన తర్వాతే చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. లేనిపక్షంలో, ఈ కూల్చివేతల వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ రాజకీయ మూల్యాన్ని మిగిల్చే ప్రమాదం ఉంది.

## వరంగల్ క్రికెట్ ప్రేమికులకు తీపి కబురు..

(వరంగల్)

వరంగల్ జిల్లాలోని క్రికెట్ ప్రేమికులకు, యువతకు గుడ్‌న్యూస్. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు చురుగ్గా పనులు జరుగుతున్నాయని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మె?ల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులో ఈ స్టేడియం అందుబాటులోకి రానుందని చెప్పారు. క్రికెట్ స్టేడియం అందుబాటులోకి వస్తే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా జరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చారు.తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. తెలంగాణను దేశపు క్రీడా రాజధాని మార్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్.. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025ను ప్రవేశపెట్టారు. ఈ పాలసీలో భాగంగా 2036 ఒలింపిక్స్‌లో మన రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం సుమారు 200 ఎకరాల భూమిని కేటాయించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో స్పోర్ట్స్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించారు.అందులో భాగంగా.. వరంగల్ జిల్లాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు రెడీ అయ్యారు. ఈ విషయాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. త్వరలోనే జిల్లాకు క్రికెట్ స్టేడియం వస్తుందని చెప్పారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా.. ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కడియం తెలిపారు. ప్రస్తుతం స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద ఉందని అన్నారు.

కాగా, జిల్లా యువత చాలా కాలంగా క్రికెట్ స్టేడియం కోసం ఎదురు చూస్తోంది. ఈ మేరకు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులోని 163 నేషనల్ హైవేకు సమీపంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)కు భూమి ఉంది. దీంతో ఆ ప్రాంతంలోనే స్టేడియం నిర్మాణం చేపడితే అనుకూలంగా ఉంటుందనే నిర్ణయానికి అధికారులు వచ్చారు.దీంతో కుడా పరిధిలోని 30 ఎకరాల భూమి వివరాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్‌రంజన్‌కు అందజేశారు. ప్రస్తుతం ఈ ఫైల్ పెండింగ్‌లో ఉండగా.. త్వరలోనే స్టేడియం నిర్మాణానికి అనుమతులు రానున్నాయి. అదే జరిగితే క్రికెట్ ప్రేమికుల చిరకాల కోరిక తీరనుంది. వరంగల్ కేంద్రంగా అంతర్జాతీయస్థాయి మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే ఛాన్స్ ఉంటుంది.

# బీజేపీ విధానాలతో దళితుల మనుగడకు ముప్పు

## ఉద్యమించేందుకు దళితులు ఏకం కావాలి

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్



(కరీంనగర్)

భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక, అభివృద్ధి నిరోధక విధానాలను ఎండగడుతూ ఉద్యమించేందుకు దళితులంతా ఏకం కావాలని ఏఐసీసీ జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ పిలుపునిచ్చారు. గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన టీపీసీసీ ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ దళితులను అణగదొక్కేందుకు బీజేపీ, ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తున్నదని ఘాటుగా విమర్శించారు. దళితులపై రాజకీయంగానే కాకుండా ఆధ్యాత్మిక పరంగానూ పెత్తనం చెలాయించాలని చూస్తున్నదని, ఈ కుట్రలను తిప్పి కొట్టకుంటే దళితుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలకులు పథకం ప్రకారమే దళితులను విద్యకు దూరం చేస్తున్నారని, ఈ విధానాల ఫలితంగానే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు విద్య దళితులకు, బడుగు బలహీనవర్గాలకు అందని ద్రాక్షగా తయారయిందని ఆయన విమర్శించారు. గత పన్నెండు సంవత్సరాలలో కేంద్ర బడ్జెట్ లో విద్యకు కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయిస్తుండటం వల్ల కేంద్ర ప్రభుత్వ విధానమేమిటో తేటతెల్లమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. అందువల్లనే దళితులకు, బడుగు బలహీనవర్గాల పిల్లలకు స్కాలర్ షిప్పులు కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వరంగ విద్యా సంస్థలకు నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తున్నారని, తద్వారా పిల్లలు విద్యకు దూరమై కూలీ పనులు చేసుకునే పరిస్థితి కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

12న బాధ్యతల స్వీకరణ.. టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం దళితులను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు.

బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తోపాటు దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని దళిత సంఘాల నాయకులు హాజరవుతారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళితులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ విభాగం సమన్వయకర్త శుక్లా, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్, టీపీసీసీ దళిత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఉస్మానియా జాక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ హక్కుల పోరాట సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం



మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో లంబాడీ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని 18 మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు భూక్యా రామ్మూర్తి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూగులోతు భీమా నాయక్..

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యార్థి సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ మాట్లాడుతూ మహబూబాబాద్ (మానుకోట) గడ్డ ఉద్యమాలకు పుట్టినిల్లు అని అన్నారు. "మానుకోట గడ్డ ఉద్యమ గడ్డగా చరిత్రలో నిలిచింది" గిరిజన సమాజ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, గిరిజనుల అభివృద్ధికి సంబంధించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే లంబాడీ సమాజానికి న్యాయం జరగాలంటే చేవెళ్ల ఎస్టీ ప్రకటనను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడీ సమాజం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. అందువల్ల లంబాడీ సమాజానికి గౌరవప్రదంగా మంత్రివర్గంలో ఒక మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ లంబాడీ సమాజానికి మంత్రి పదవి ఇవ్వకుండా ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని విమర్శించారు. లంబాడీల హక్కులు, అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల ఎస్టీ ప్రకటన అమలు కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

సమావేశంలో లంబాడీ సమాజ అభివృద్ధి, హక్కుల సాధన కోసం పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరింత బలమైన పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బానోత్ చందూలాల్ నాయక్, కార్మిక విభాగం నాయకుడు మంగిలాల్ నాయక్, వికలాంగుల విభాగం నాయకుడు రాందాస్ నాయక్, మండల నాయకులు లూనావత్ జగన్ నాయక్, జరుపుల వెంకన్న నాయక్, భూక్యా సుధాకర్ నాయక్, బోడ రమేష్ నాయక్, మోహన్ నాయక్, శ్రీను నాయక్, చంద్రశేఖర్, అజయ్ నాయక్, పుల్సింగ్ నాయక్, విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, రాష్ట్ర కోశాధికారి గూగులోతు సూర్య ప్రకాష్, భూక్యా శ్రీకాంత్, రమేష్ నాయక్, శివ వర్మ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లంబాడీ సమాజ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని నిర్ణయించారు.

# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాకారుల ప్రతిభకు వేదిక..

## అర్హత సాధించిన టీంలకు అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పోటీలు షురూ..





(కరీంనగర్)

ఖేలోఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడా పోటీల్లో అర్హత సాధించి, విజేతలుగా నిలిచిన టీంలకు పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి , నగరపాలక సంస్థ మేయర్ డిప్యూటీ మేయర్ కోలగని శ్రీనివాస్, సునీల్ రావు , కార్పొరేటర్లు హాజరయ్యారు.

ఈ ప్రోగ్రాంకు హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన శైలిలో క్రీడలు ఒక భాగమని, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే కాకుండా, మానసిక సమస్యలను దూరం చేస్తాయన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలు క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, చెట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యూహరచన నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన అలవాడేలా చేస్తాయన్నారు. భేటీ ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ముఖ్యంగా ఈ క్రీడా పోటీలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అయిందన్నారు. పార్లమెంట్ పరిధిలో నిర్వహించే వివిధ క్రీడలకు మంచి రెస్పాన్స్ వచ్చిందని, అసెంబ్లీ స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచి అర్హత సాధించిన సాధించిన జట్టులకు పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు స్థాయిలో విజేతలుగా నిలిచే మొదటి, రెండవ స్థానం పొందిన టీం లకు ఈనెల 8 న బహుమతుల ప్రధానోత్సవం ఉ ంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్ లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కేపీ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ , తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుజ్జశ్రీనివాస్, ఎర్రం మహేష్, కరండ్ల మధుకర్, తణుకు సాయి కృష్ణ, శ్రవణ్, విమల్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు అక్రమణాలపై సమగ్ర విచారణ జరపాలి

## అక్రమణలు తొలగించి దోషులు ఎంతటి వారైనా ప్రజా కోర్టులో శిక్షించాలి

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు

(కరీంనగర్)

కరీంనగర్ నగరంలో కొందరు ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రోడ్లను ప్రభుత్వ ఆస్తులను అక్రమలకు గురిచేసారని వీరిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించి ప్రభుత్వం ఆస్తిని స్వాధీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ నగరాన్ని ప్రజాప్రతినిధులే ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తూ జైలుకు పోయారని అయినా వీరి వక్రబుద్ధి మారడం లేదని ప్రభుత్వ ఆస్తులను, రోడ్లను కబ్జా చేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొట్టుతున్న పట్టించుకునే అధికారులు జిల్లాలో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.

నూతనంగా ఎన్నికైన మేయర్ కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాలకు గురైన స్థలాలను కాపాడాలని రామచంద్రాపూర్ కాలనీ భగత్ నగర్ లో రోడ్లను మూసేసి భవనాలు నిర్మించారంటే ఎంత స్థాయిలో కబ్జాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవాలని కబ్జాల వైపు మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే వారి అవినీతి ఎంత ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గతంలో ఒక లెక్క ఇప్పుడు ఒక




లెక్క అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన బండి సంజయ్ కి కబ్జాలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. అక్రమనలకు అవినీతి పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చెప్పిన బండి సంజయ్ రామచంద్రాపూర్ కాలనీ, భగత్ నగర్ లో తమ పార్టీ ప్రజా ప్రతినిధులు చేసిన కబ్జాపై మాట్లాడాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు వేసి అమ్మిన చరిత్రఉందని, చెరువులు, కుంటలను, పరం పోగు భూములను మాయం చేసిన ప్రజాప్రతినిధులు ఉన్నారని రానున్న కాలంలో వీటన్నింటిని బహిర్గతం చేసి ప్రజా ఆందోళన చేపడుతామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన

# హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

వరంగల్

వేం నరేందర్ రెడ్డి ,ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో రాజ్యసభ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. తెలంగాణ నుంచి ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ తరపున వేం నరేందర్ రెడ్డి మరియు అభిషేక్ మను సింఘ్వీ మాత్రమే సరైన పత్రాలతో నామినేషన్ వేసినందున, వీరిద్దరి ఎన్నిక దాదాపు ఏకగ్రీవం కానుంది. ఈ సందర్భంగా హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంక ట్రామ్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.



## మరిపెడ మున్సిపల్ చైర్మన్ గా వీసారపు ప్రగతి బాధ్యతల స్వీకారం

# అభివృద్ధికి అందరం కలిసి పనిచేయాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, తన పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై నూతన చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, నీ అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అందరూ సమన్వయంతో పనిచేయాలని పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలాకృషి చేస్తానని పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తానని ప్రజల సహకారంతో మరిపెడను అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, నూతన వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ అఫ్జల్, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, నల్లు శ్రీకాంత్ రెడ్డి, అల్వాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, గుండగాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, భాష్పంగు రవికాంత్, కొంపల్లి సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జర్పుల విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.. కార్యక్రమం సందర్భంగా నూతన చైర్మన్‌కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నూతన నాయకత్వం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలులో అందరూ

# భాగస్వామ్యం కావాలి : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని






వరంగల్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్య క్రమం రాష్ట్ర వ్యాప్తంగా వేగంగా అమలవుతోంది. ఈ కార్యక్ర మంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా మేయర్ గుండు సుధారాణి , హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.

అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందా లనే ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాం గం సమర్ధవంతంగా పనిచేయా లని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నా రని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే 99 రోజులలో పట్టణాభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

# ఇరాన్‌కు రష్యా ఇంటెలిజెన్స్ సాయం..



**(ఢిల్లీ)**

పశ్చిమాసియాలో యుద్ధ సమీకరణాలు మారిపోతున్నాయి. ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక మద్దతు ఇస్తోందని తాజాగా ఓ నివేదిక పేర్కొంది. అమెరికా యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు, సైనిక స్థావరాల గురించి ఇరాన్‌కు రష్యా 'రియల్ టైమ్ ఇంటెలిజెన్స్' సహకారం అందిస్తోందని తెలిపింది. యుద్ధం తీవ్రమవుతున్న వేళ, అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఇది దోహదపడుతోంది. ఓ ప్రముఖ అమెరికన్ పత్రిక కథనం ప్రకారం.. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికా యుద్ధనౌకలు, విమానాలు, ఇతర సైనిక స్థావరాల సమాచారాన్ని ఇరాన్‌కు రష్యా చేరవేసిందని ముగ్గురు అధికారులు వెల్లడించారు.

యుద్ధం ప్రారంభంలోనే ఇరాన్.. అమెరికా దళాలను కనిపెట్టే శక్తిని చాలావరకు కోల్పోయింది. అయినా అగ్రరాజ్య సైనిక లక్ష్యాలపై దాడులు చేయగలుగుతోంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరాన్ వేల సంఖ్యలో వన్-వే ఎటాక్ డ్రోన్లను, వందల క్షిపణులను అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలు, ఇతర లక్ష్యాలపై ప్రయోగించింది. అమెరికా కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలనూ దెబ్బతీస్తోంది.

రష్యాకు చెందిన అధునాతన ఉపగ్రహ సేవలు ఇరాన్‌కు లభిస్తున్నాయని, అందుకే దాని లక్షిత దాడుల సామర్థ్యం పెరిగిందని నిపుణులు భావిస్తున్నారు. ఇరాన్ వద్ద పరిమిత సంఖ్యలోనే సైనిక ఉపగ్రహాలు ఉన్నాయి. అందువల్ల రష్యా అందించే శాటిలైట్ చిత్రాలు వారికి ఉపయోగపడుతున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యా, తన నిఘా, టార్గెటింగ్ సామర్థ్యాలను బాగా మెరుగుపరుచుకుంది. దాని ఫలితంగా ఇప్పుడు ఇరాన్ తన ప్రత్యర్థి గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకొని దాడులు చేయగలుగుతోంది. ఇరాన్‌కు రష్యా సహకారం అందిస్తోందనే కథనాలపై స్పందించడానికి అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ, రక్షణ శాఖ నిరాకరించాయి.

ఉక్రెయిన్ యుద్ధంలో ఇరాన్, చైనా, ఉత్తర కొరియాలు రష్యాకు వివిధ రూపాల్లో సైనిక సహకారాన్ని అందించాయి. మరోవైపు అమెరికా నేరుగా ఉక్రెయిన్‌కు ఆయుధాలతోపాటు, ఇంటెలిజెన్స్ సహకారం అందించింది. ఉక్రెయిన్ నగరాలపై దాడికి రష్యా ఉపయోగిస్తున్న డ్రోన్‌లను ఇరాన్ సరఫరా చేసింది. అందుకే రష్యా ఇప్పుడు ఇరాన్‌కు ఇంటెలిజెన్స్ సహకారం అందిస్తోంది. అయినప్పటికీ పశ్చిమాసియాలో జరుగుతున్న ఈ భీకర యుద్ధంలో రష్యా నేరుగా ప్రవేశించే అవకాశం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ దేశానికి ఉక్రెయినే మొదటి ప్రాధాన్యమని చెబుతున్నారు.

# పశ్చిమాసియాలో దయనీయ పరిస్థితి

## తీవ్రమైన మానవత్వ అత్యవసర పరిస్థితి ఐక్యరాజ్య సమతి ఆందోళన

**(జెనీవా)**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమ దాడులతో పశ్చిమాసియాలో పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో తీవ్రమైన మానవత్వ అత్యవసర పరిస్థితి నెలకొన్నట్లు ప్రకటించింది. ఐక్యరాజ్యసమితికి చెందిన శరణార్థి ఏజెన్సీ డైరెక్టర్ అయాకీ ఇటో జెనీవాలో విలేకరులతో మాట్లాడారు. ఇజ్రాయిల్ దాడులతో లెబనాన్‌లో దాదాపు లక్ష మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని, ఇందులో పదివేల మంది సరిహద్దులు దాటి వెళ్లిపోయారని తెలిపారు. అయితే ఇది అంచనా సంఖ్య మాత్రమేనని, వాస్తవ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండవచ్చునని చెప్పారు. ఈ సంక్షోభంపై ఈ ప్రాంతంలోనూ, ఆగేయాసియాలోనూ తక్షణ ప్రతిస్పందన అవసరమని అన్నారు. అమెరికా, ఇజాయిల్ దాడులతో ఇరాన్‌లో ప్రారంభంలోనే లక్ష మంది నిరాశ్రయులయ్యారని, ఇరాన్‌లోని తమ సిబ్బందికి సహాయం కోరుతూ ప్రతిరోజూ వందలాది కాల్స్ వస్తున్నాయని వెల్లడించారు. సామూహిక స్థానభ్రంశం కారణంగా ఇతర సమస్యలతో పాటు వ్యాధులు కూడా విజృంభించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్వాసితులైన ప్రజలకు తగినంత నీరు, పారిశుధ్యం లేకపోవడం మమ్మల్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఇటో మీడియాకు తెలిపారు.

# భారతీయ విద్యార్థులకు గణనీయంగా తగ్గిన ఎఫ్-1 వీసాల జారీ

**(న్యూఢిల్లీ)**

ట్రంప్ యంత్రాంగం వలసేతరులపై విధించిన కఠిన ఆంక్షలతో అమెరికా గతేడాది భారతీయ విద్యార్థులకు జారీ చేసిన ఎఫ్-1 వీసాల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024తో పోలిస్తే.. గతేడాది జూన్-జులైలో జారీ చేసిన వీసాల సంఖ్య 69శాతం తగ్గినట్లు యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ విడుదల చేసిన డేటా తెలిపింది. ఎఫ్-1వీసా అనేది అంతర్జాతీయ విద్యార్థులు అమెరికాలో గుర్తింపు పొందిన కళాశాలలు, యూనివర్శిటీలు లేదా స్పెషల్ లాంగ్వేజ్ కోసం పూర్తి సమయం చదువుకునేందుకు జారీ చేసే వలసేతర, తాత్కాలిక వీసాలు. గతేడాది జూన్-జులై మధ్య సుమారు 12,776 ఎఫ్-1వీసాలు జారీ చేసింది. ఇది 2024లో ఇదే సమయంలో జారీ చేసిన వీసాల సంఖ్య 41,336తో పోలిస్తే మూడో వంతు కంటే తక్కువ. అమెరికన్ యూనివర్శిటీల్లో అకడమిక్ ఇయర్ ఆగస్టు-సెప్టెంబర్ మధ్య ప్రారంభమవుతుంది. గతేడాది డేటాతో పోలిస్తే.. జూన్-జులైలో భారతీయులకు జారీచేసిన ఎఫ్-1వీసాల సంఖ్య గరిష్ట స్థాయికి చేరుకుంది. అకడమిక్ ఇయర్ ప్రారంభానికి ముందు, 2025 జూన్‌లో ఈ సంఖ్య 10,695కాగా, జులైలో 2,081కి, ఆగస్టులో 2,389కి పడిపోయింది. 2024లో, జూన్‌లో 26,731 అత్యధిక నెలవారీ సంఖ్య కాగా, 2023 జూన్‌లో ఈ సంఖ్య 40,224గా ఉంది. కరోనా మహమ్మారి అనంతరం ఎఫ్-1 వీసాల జారీ పెరిగింది. 2021 జూన్ మరియు జులైలో 40,194 నుండి 2022లో ఆ నెలల్లో 62,229కి, 2023లో 72,027కి పెరిగింది. అయితే ట్రంప్ అధికారం చేపట్టక ముందే, 2024 జూన్, జులై నెలల్లో 41,336కి పడిపోయిందని డేటా తెలిపింది.



**2025లో వీసాల జారీ డేటాను పరిశీలిస్తే..** జూన్, జులై, ఆగస్టుల నెలలకు సంబంధించిన నెలవారీ వీసాల జారీ గణాంకాలు ఈ వారం విడుదలయినట్లు జాతీయ మీడియా తెలిపింది. కరోనా అనంతరం మార్చి నుండి మే వరకు భారతీయ విద్యార్థులకు జారీ చేసిన ఎఫ్-1 వీసాల సంఖ్య (9,906) ఆనెలల్లో కనిష్టస్థాయికి పడిపోయిందని, గతేడాది ఇదే నెలలతో పోలిస్తే 27శాతం తగ్గినట్లు జాతీయ మీడియా గతేడాది జులైలో పేర్కొంది. ట్రంప్ అధికారం చేపట్టిన అనంతరం ఆంక్షల ఫలితంగా 2025 జూన్, జులైలో ఎఫ్-1 వీసాల .జారీలో భారీ తగ్గుదల కనిపించింది. మే చివరి నుండి జూన్ 18న తిరిగి ప్రారంభించేవరకు కొన్ని వారాల పాటు వీసా దరఖాస్తుదారుల ఇంటర్వ్యూలను నిలిపివేశారు. జూన్ 23న ఎఫ్, ఎం, జె వీసాల దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాల్లోని రహస్య సమాచారాన్ని పబ్లిక్ సెట్టింగ్‌లో ఉంచాలని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించిన సంగతి తెలిసిందే. గత ఐదేళ్లుగా వారు వినియోగించిన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ యూజర్ నేమ్, హ్యాండిల్‌లను వారి దరఖాస్తు ఫారమ్‌లో స్పష్టంగా జాబితా చేయాలని ఆదేశించింది. 2025 ప్రారంభంలో ట్రంప్ యంత్రాంగం తీసుకున్న చర్యలు విద్యార్థుల్లో ఆందోళనకు దారితీశాయి. హార్వార్డ్, స్టాన్‌ఫోర్డ్ సహా పలు యూనివర్శిటీలకు గ్రాంట్స్‌ను స్తంభింపచేసింది. పాలస్తీనా అనుకూల నిరసనలు చేపట్టారంటూ గతేడాది ఏప్రిల్‌లో అంతర్జాతీయ విద్యార్థుల స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎస్ఇవిఐఎస్) రికార్డులను రద్దు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు తిరిగి నియమించింది.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్**

సమాజ నిర్మాణంలో కుటుంబ వ్యవస్థలో మహిళల యొక్క పాత్ర విశిష్టమైనదని మరియు వారు ప్రేమ, సహనానికి ప్రతీ కని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల లో మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ అభివృద్ధికి నాంది పలుకు తుందని మరియు కుటుంబ పోషణలో చాలా కీలక పాత్ర పోషిస్తున్నది వారు తెలిపారు. మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడానికై మహిళా దినోత్సవాన్ని జరుపు తారని, సమాజాభివృద్ధికి నేటి కాలంలో మహిళలు ఉద్యోగం లో సైతం రాణిస్తున్నారని మరియు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం చాలా గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. కుటుంబం సమా జం బాగుండాలంటే వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని ఆయన అభి ప్రాయపడ్డారు. స్త్రీలు లేని సమాజాన్ని ఊహించ లేమని, వ్యాపారాలలో, రాజకీయాల్లో సైతం




రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రధానంగా వ్యాపార రంగంలో సుధా నారాయణమూర్తి, క్రీడారంగం లో హర్మన్ ప్రీత్ కౌర్ తదితరు లు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తుపై అహర్నిశలు కృషి చేస్తున్న మహిళా బోధన ఉ బోధనేతర సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి జిల్లా కమిటీని ప్రకటించిన జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**మంచిర్యాల**

మంచిర్యాల జిల్లా మందమర్రి బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా కేంద్రం లో చార్వాక ఈ ఎన్ టి ట్రస్ట్ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీని ప్రకటించారు ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీలో నియామకమైన వారు బి.ఎస్.పి మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి సంతోష్ కుమార్, ఉప్పరి సాగర్ జిల్లా కోశాధికారి, రాచర్ల సరేష్ జిల్లా కార్యదర్శి, ఎండి మాతిన్ ఖాన్ జిల్లా ఈసీ మెంబర్, శెట్టి ప్రవళిక జిల్లా ఈసీ మెంబర్ గా నియామకమయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జోన్ ఇంచార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇన్చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు బాంసెప్ జిల్లా కన్వీనర్ శెట్టి శంకరయ్య, నాయకులు సిరికొండ బోస్, దాగం వాలీ హైదర్,గాజుల శంకర్, రహీం బాబా, దుర్గం గంగారాం మడిపల్లి రాములు, కృష్ణ, శ్రీనివాస్,మహిళా నాయకురాలు కాదశి భాగ్యలక్ష్మి, ముల్కల్ల లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ పథకాలతో మహిళల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు

**(హైదరాబాద్)**

ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలోని మహిళలకు అపార గౌరవం, అవకాశాలు లభిస్తున్నాయని, నారీ శక్తి అనేది బీజేపీ నినాదం మాత్రమే కాదని, దేశ నిర్మాణానికి సంబంధించిన ఒక జాతీయ మిషన్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర మహిళ మోర్చా విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజై ప్రసంగించారు. మోడీ ప్రారంభించిన భేటీ బచావో, భేటీ పడావో పథకం సమాజంలో పెద్ద మార్పు వచ్చిందన్నారు. నేడు ఆడబిడ్డలను కాపాడడమే కాకుండా వారికి విద్య, సాధికారత కల్పించే దిశగా దేశం ముందుకు సాగుతోంది.

కేంద్ర ప్రభుత్వం మహిళల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. పీఎం ఉజ్వల యోజనతో కోట్లాది కుటుంబాలు ఎల్‌పీజీ సౌకర్యం పొందాయని, గ్యాస్ వాడకంతో గృహ వాయు కాలుష్యం తగ్గి, మహిళల ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. ఆవాస్ యోజనతో కోట్లాది మంది పేద కుటుంబాలకు పక్కా ఇల్లు కల్పిస్తూ, మహిళల పేరుతో ఇంటి హక్కు, తక్కువ వడ్డీతో రుణాలు, అధిక సబ్సిడీ కల్పిస్తూ సొంతింట కలను సాకారం చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా బీజేపీ మద్దతుతో ఎన్నుకోవడం జరిగింది. సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన మహిళలను సాధికారత కల్పించాలనే బీజేపీ సంకల్పానికి నిదర్శనమన్నారు. పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్



కల్పించేందుకు చట్టం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండగా, కొత్త పార్లమెంట్ భవనంలో తొలి రోజే దీనిని ఆమోదింపజేసి మోడీ ప్రభుత్వం మహిళా సాధికారతపై తన నిబద్ధతను చాటిచెప్పిందన్నారు. తెలంగాణలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని గృహ హింసతో పాటు ఇతర నేరాల కేసులు వేలల్లో నమోదవుతున్నాయి. భద్రత కల్పించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందని మండిపడ్డారు. చదువుకున్న మహిళలు, యువ మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన సమయం వచ్చిందన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం

**మంచిర్యాల**

క్యాతనపల్లి మున్సిపాలిటీ 1వ వార్డు లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాండ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 200 మంది లబ్ధిదారులకు అందచేసి సుమారు 4 నెలలు గడుస్తున్నప్పటికీ లబ్ధిదారులలు ఇండ్లలోకి వెళ్లాలంటే ముఖ్యంగా నిత్యం కాలాకృత్యాలు తీర్చుకునేందుకు మంచినీటి సదుపాయం, త్రాగడానికి మంచినీటి సౌకర్యం లేదని, వాటికి సంబంధించి 4 కమర్షియల్ మీటర్లు, అంతర్గత సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. మంజూరైన ఇండ్లలో ఎవరు లేక పోవడంతో అల్లరి మూకలు అ ఇండ్లకు ఉన్న అద్దాలను పగల కొడుతున్నారని, మందు బాబులకు అడ్డాగా మారిందని, స్థానిక పోలీసులు రాత్రిపూట నిఘా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. వీలైనంత తొందరగా పైన ఉన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. సానుకూలంగా



స్పందించిన మంత్రి వివేక్ వీలైనంత తొందరగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని క్యాతనపల్లి మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుడు దండు సదానందం, కాంగ్రెస్ నాయకులు రహమాత్ పాషా, తుంగపిండి ప్రసాద్, బంగారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం...



**జగిత్యాల**

మెట్ పల్లి మండలం లోని కోనరావుపేట గ్రామంలో సర్పంచ్ మారు గంగారెడ్డి ఆధ్వర్యంలో99 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్హాహాజక్కని పరందాములు వార్డు మెంబర్లు మిట్టపెల్లి బూమేష్ అనిరెడ్డి గంగు విలాసాగర్ నగేష్హాశనిగరపు లావణ్యహామరియు అంగన్వాడీ టీచర్లు మరియు బాపురపు వనిత వి ఓ ఏ కారోబార్ పుల్ల శ్రీనివాస్ ఆశ వర్కర్లు మహిళా సంగం సభ్యురాళ్లు ఫీల్డ్ అసిస్టెంట్ ముదం శీను సపాయిలు గట్టయ్య, మోహన్ మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమం..



**జగిత్యాల**

జగిత్యాల జిల్లామెట్ పల్లిహాపట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొనిహాహాఈరోజు ముందస్తుగా మున్సిపల్ కార్యాలయంలో మహిళా శక్తిని గౌరవిస్తూ ప్రత్యేక వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ గౌరవనీయులైన మైలారపు లింబాద్రి పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య మహిళ కార్మికులకు మరియు కార్యాలయ మహిళా అధికారులకు,హాహాఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది ముఖ్యంగా మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులు అందిస్తున్న సేవలకు అభినందనీయంహాహాఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకుహాహాశుభాకాంక్షలు తెలపడం జరిగింది..

# వాట్సాప్ ద్వారా టెన్త్ హాల్ టికెట్లు..
## ఈ నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పెడితే చాలు



(హైదరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవ్వనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం ఓ గుడ్‌న్యూస్ అందించింది. టెన్త్ విద్యార్థుల హాల్‌టికెట్లను వాట్సాప్ ద్వారా పొందచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీహరి వెల్లడించారు. ఇందుకోసం ఏ వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ చేయాలి ఏయే వివరాలు నమోదు చేయాలి అనే విషయాలను ఆయన తెలిపారు. హాల్‌టికెట్ ఏవిధంగా సింపుల్‌గా డౌన్‌లోడ్ చేసుకోవాలో స్టెప్? బై స్టెప్ తెలుసుకుందాం.

**హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఈ స్టెప్స్ ఫాలో అవ్వండి :**

ముందుగా మీ ఫోన్ నుంచి 8096958096 అనే వాట్సప్ నంబర్‌కు హాయ్ అని మెసేజ్? చేయండి

అప్పుడు 'వెల్‌కమ్‌టూ మీ సేవ' అని వస్తుంది

తర్వాత (ssc hall ticket march-2026) అని ఎంటర్ చేయాలి

ఇప్పుడు ఎస్ఎస్‌సీ హాల్ టికెట్ ఓపెన్ సర్వీస్ అనే లింక్ కనిపిస్తుంది

ఓపెన్ సర్వీస్‌పై క్లిక్ చేయండి

ఇప్పుడు ఎస్ఎస్‌సీ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ అనే ఆప్షన్ వస్తుంది

మీ జిల్లా, పాఠశాల పేరు ఎంచుకోండి

మీ పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేస్తే హాల్‌టికెట్ వస్తుంది

దాన్ని ఇంటర్?నెట్ సెంటర్ లేదా మీ సేవలో ప్రింట్ తీసుకోవచ్చు

హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ : విద్యార్థుల హాల్ టికెట్లను పాఠశాలల లాగిన్‌లో కూడా వాటిని ఉంచామని, ఈ నెల 5వ తేదీ నుంచి ఆయా పాఠశాలల హెచ్ఎంలు/ప్రిన్సిపాళ్ల నుంచీ పొందొచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరీక్షల విభాగం వెబ్‌సైట్ నుంచి కూడా విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం ఉందని పేర్కొన్నారు. ఈసారి కొత్తగా హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించామన్నారు. దాని ఆధారంగా విద్యార్థులు తమ ఇళ్ల నుంచి పరీక్షా కేంద్రం ఎంత దూరంలో ఉంది? వెళ్లేందుకు ఎంత టైమ్ పడుతుంది చిరునామా తదితర వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. హాల్‌టికెట్లో ఏమైనా పొరపాట్లు ఉంటే ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే : పదోతరగతి పరీక్షలు మార్చి 14వ తేదీ నుంచి జరగనున్నాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమై, మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్?ను ఇప్పటికే విడుదల చేసిన విషయం విధితమే. ఏ రోజు ఏ పరీక్ష ఉందనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

మార్చి 14వ తేదీన ప్రథమ భాషా పరీక్ష

మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష

మార్చి 23 థర్డ్ లాంగ్వేజ్

మార్చి 28 గణితం

ఏప్రిల్ 2 సైన్సు పార్ట్-1 ఫిజిక్స్

ఏప్రిల్ 7 బయాలజీ

ఏప్రిల్ 13 సాంఘిక శాస్త్రం పరీక్ష

ఏప్రిల్ 15 ఒకేషనల్ కోర్సు(వృత్తివిద్యా కోర్సు) పేపర్-1 భాషా పరీక్ష

ఏప్రిల్ 16 ఒకేషనల్ కోర్సు(వృత్తివిద్యా కోర్సు) పేపర్-2 లాంగ్వేజ్ పరీక్ష

విద్యార్థులకు నిపుణుల సూచనలు ఇవే : పరీక్షలు సమీపిస్తున్నందున ఇప్పటి వరకు చదివినవే మరోసారి రివిజన్? చేసుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలి. ప్రీవియస్? ప్రశ్నపత్రాలను సాధన చేయాలి. పరీక్షకు ముందురోజే ఎగ్జామ్‌సెంటర్ ఎక్కడ ఉందో చూసుకోవడం మంచిది. లేదంటే చివరలో కంగారు పడాల్సి వస్తుంది. మీకు బాగా తెలిసిన ప్రశ్నలకే సమాధానాలకు మొదట రాయడం ఉత్తమం. గణితంలో ఫార్ములాలను అండర్?లైన్ చేయాలి. పరీక్షల సమయంలో తేలికైన ఆహారం తీసుకోవడం మంచిది. రోజూ తగినంత నీరు తీసుకోవాలి. పరీక్ష ఎలా రాస్తానో అనే ఆందోళన వీడి నేను బాగా రాయగలను అనే ఆత్మవిశ్వాసంతో ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# 20 లక్షల కుటుంబాలకు ఉచితంగా సోలార్..
## రూ. 24 వేల కోట్లతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు లక్ష్యం

(హైదరాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్లన్నింటిపై (రూఫ్‌టాప్) సౌరవిద్యుత్ ఏర్పాటు చేయడం కోసం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం మొదటిదశలో 20 లక్షల ఇళ్లపై వచ్చే డిసెంబరు చివరిలోగా రూ.24 వేల కోట్లతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు లక్ష్యంగా పెట్టుకుంది. రెండు సంవత్సరాలో పేదల ఇళ్లన్నింటికీ విస్తరించాలని యోచిస్తోంది. ఒకవేళ ఇది విజయవంతమైతే రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చును భరిస్తూ పేదల నుంచి పైసా కూడా తీసుకోకుండా రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ అమలు చేయడం దేశంలో మొదటిసారి అవుతుంది. కాగా మొత్తం రూ.24 వేల కోట్ల వ్యయంతో రూ.12 వేల కోట్లు రాయితీగా పీఎం సూర్యఘర్ పథకం కింద ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ క్రమంలో సాంకేతిక సమస్యలను అధిగమించి సహకరించాలని విన్నవించింది. దీనిపై ఈ ప్రతిపాదనలపై కేంద్ర నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల మంత్రిత్వశాఖ (ఎంఎన్ఆర్ఈ ) తాజాగా సానుకూలంగా స్పందించింది.

సూర్యఘర్ కింద కోటి ఇళ్లపైగా సోలార్ ప్యానెల్స్ : ప్రస్తుతం కేంద్రం పీఎం సూర్యఘర్ కింద దేశంలో కోటి ఇళ్లపైగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు ఎంఎన్ఆర్ ఈ రాయితీ ఇస్తోంది. ప్రజలెవరైనా ఇంటిపై సౌరవిద్యుత్ ఏర్పాటు చేసుకుంటే ఒక కిలో వాట్‌కు రూ.30 వేలు, రెండు అయితే రూ.60 వేలు, గరిష్ఠంగా 3 కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీని ఇంటి యజమాని బ్యాంకు అకౌంట్లో జమ చేస్తుంది. అయితే తాజాగా ఈ నిబంధనే అవరోధంగా మారినట్లు ఎంఎన్ఆర్ఈకి రాష్ట్ర ఇంధనశాఖ పేర్కొంది. తెలంగాణలో ప్రైవేటు సోలార్ కంపెనీలతో పేదలకు చెందిన 20 లక్షల ఇళ్లపై సౌరవిద్యుత్ ఏర్పాటు చేయిస్తామని, అలాగే ప్రజలకిచ్చే రాయితీని ఆ కంపెనీల బ్యాంకు అకౌంట్లకు పంపాలని రాష్ట్ర సర్కార్ కోరింది. ఇప్పటివరకే కొన్ని గ్రామాల్లో ప్రయోగాత్మకంగా 40 వేల ఇళ్లపై ఇలా కంపెనీలతో సోలార్? ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ కంపెనీల ఖాతాలకు రాయితీని



పంపడానికి అంగీకరించినందున అలాగే 20 లక్షల ఇళ్లకూ కూడా ఇవ్వాలని తాజాగా రాష్ట్ర ఇంధనశాఖ కోరింది.

నెలకు రూ.240 కోట్ల కరెంట్ ఉత్పత్తి : 20 లక్షల ఇళ్లపై 2 కిలోవాట్ల చొప్పున సామర్థ్య గల సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు ఎంఎన్ఆర్ ఈ అనుమతిస్తే ఒక్కో ఇంటికి సగటున రూ.1.20 లక్షలు ఖర్చు అవుతుంది. ఇందులోనే రూ.60 వేల చొప్పున రూ.12 వేల కోట్లను సబ్సిడీ సేకరించి ఈ పథకానికి ఖర్చు చేయాలనే ప్రతిపాదనలున్నాయి. ఒక్కో ఇంటిలో రోజుకు కనీసం 8 యూనిట్ల చొప్పున మొత్తం 20 లక్షల ఇళ్ల నుంచి 1.60 కోట్ల యూనిట్ల కరెంటు ఉత్పత్తి జరిగి విద్యుత్‌గ్రిడ్‌కు సరఫరా అవుతుంది.

అయితే ఈ లెక్కన రోజుకు రూ. 8 కోట్ల కరెంటు ఉచితంగా ఈ ఇళ్ల నుంచి గ్రిడ్‌కు రావడంతో నెలకు రూ.240 కోట్ల కొనుగోలు భారం డిస్కంలకు తప్పుతుంది. అలాగే ఇప్పుడు గృహజ్యోతి పథకం 20 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల కరెంటును ప్రభుత్వం ఫ్రీగా ఇచ్చి ఈ బిల్లుల కింద నెలకు రూ.100 కోట్లను ప్రతి నెల డిస్కంలకు చెల్లింపులు చేస్తోంది. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో ఈ రూ.100 కోట్ల ఆర్థికభారం తప్పడమే కాకుండా మరో రూ.140 కోట్ల చొప్పున సర్కారుకు మిగులుతుందని అంచనా.

# పొద్దు తిరుగుడు గింజలతో లాభాలు..

పొద్దుతిరుగుడు పువ్వు చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. సూర్యరశ్మికి అనుగుణంగా తన దిశను మార్చుకునే ఈ పువ్వు చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉంటుంది.అదే సమయంలో పొద్దు తిరుగుడు గింజలు ఆరోగ్యానికి మరింత మేలు చేస్తాయి. అవును, పొద్దుతిరుగుడు విత్తనాలు అనేక వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించే ఔషధ గుణాలతో నిండి ఉన్నాయి. ఈ గింజల్లో ప్రొటీన్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాగా ఈ రోజుల్లో గుండె సంబంధిత వ్యాధుల ముప్పు పెరిగింది. పొద్దుతిరుగుడు గింజల్లో మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది గుండెకు మేలు చేస్తుంది. మీరు ఈ విత్తనాలను క్రమం తప్పకుండా తింటే, మీరు స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుంచి బయటపడవచ్చు. ఎముకలకు మేలు చేసే మెగ్నీషియం, విటమిన్-ఇ మరియు అనేక ఇతర పోషకాలు ఈ విత్తనాలలో ఉన్నాయి. కాబట్టి ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. పొద్దు తిరుగుడు గింజల్లో ఉండే పోషకాలు ఒత్తిడిని తగ్గిస్తాయి. అంతేకాదు మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయి. ఇందులోని మెగ్నీషియం మెదడుకు మేలు చేస్తుంది. ఇక ఆర్థరైటిస్‌కు ప్రభావవంతమైనది సన్‌ఫ్లవర్ ఆయిల్ ఆర్థరైటిస్ సమస్యలతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల కీళ్లనొప్పుల సమస్య తగ్గుతుంది. అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే పొద్దుతిరుగుడు విత్తనాలలో ఉండే విటమిన్-సి,



విటమిన్-ఇ, యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు అధిక రక్తపోటు రోగులకు మేలు చేస్తాయి. ఇవి అధిక రక్తపోటును అదుపులో ఉంచుతాయి. పొద్దు తిరుగుడు విత్తనాలను నిత్యం తీసుకోవడం వల్ల హైబీపీ కంట్రోల్ అవుతుంది. అంతేకాక శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు చర్మం, వెంట్రుకలకు సంరక్షణ కలుగుతుంది. ఎముకలు కూడా దృఢంగా మారుతాయి. హార్మోన్ల సమస్యలు, ఆసమతుల్యత ఉన్నవారు పొద్దు తిరుగుడు గింజలు తింటే మంచిది. దీని వల్ల మహిళల్లో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. థైరాయిడ్ గ్రంథి మెరుగ్గా పనిచేస్తుంది. గర్భవత్నుల పొద్దు తిరుగుడు విత్తనాలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. వీటిని తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి.

# పీఎఫ్ అకౌంట్‌లో 25 శాతం ఉండాల్సిందే..
## ఉద్యోగుల భద్రతకు త్వరలో కొత్త మార్గదర్శకాలు!

(హైదరాబాద్)

ఉద్యోగుల భవిష్య భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్)-2026, ఉద్యోగుల పింఛను పథకం (ఈపీఎస్)-2026లను అమల్లోకి తీసుకురానుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈపీఎఫ్-1952, ఈపీఎస్-1995 పథకాల స్థానంలో ఇవి రానున్నాయి. ఇటీవల జరిగిన ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) కేంద్ర ట్రస్టీ బోర్డు సమావేశంలో ఈ కొత్త పథకాలకు ఆమోదం లభించింది. కేంద్ర కార్మిక శాఖ త్వరలో గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ కొత్త పథకాల ద్వారా ఉద్యోగుల పొదుపు భద్రతను పెంచడం, పింఛను వ్యవస్థను బలోపేతం చేయడం, అలాగే ఉపసంహరణ విధానాలను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

కనీస నిల్వ నిబంధన - ముఖ్యమైన మార్పు :

ఈపీఎఫ్--2026లో అత్యంత కీలకమైన మార్పు కనీస నిల్వ నిబంధన. కొత్త విధానం ప్రకారం ప్రతి ఉద్యోగి తన భవిష్య నిధి ఖాతాలో కనీసం 25 శాతం మొత్తం నిల్వగా ఉంచాల్సి ఉంటుంది.

ఉద్యోగి, యజమాని చెల్లించిన మొత్తాలు, వాటిపై వచ్చిన వడ్డీ కలిపి ఏర్పడే మొత్తం భవిష్య నిధి నిల్వగా పరిగణిస్తారు. అందులో 25 శాతం కనీస నిల్వగా ఉంచి, మిగిలిన 75 శాతం మొత్తంలో నుంచి మాత్రమే ఉపసంహరణలు చేసుకునే అవకాశం ఉంటుంది.

ఇప్పటి వరకు పీఎఫ్‌లో కనీస నిల్వ నిర్వహించాలనే నిబంధన లేకపోవడం వల్ల కొందరు ఉద్యోగులు తమ మొత్తం పొదుపును ముందుగానే ఉపసంహరించుకునే పరిస్థితులు ఉండేవి. కొత్త నిబంధన వల్ల ఉద్యోగుల భవిష్య భద్రతకు కొంత రక్షణ లభిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఉప సంహరణలకు మూడు కేటగిరీలు ఉన్నాయి. కొత్త పథకంలో ఉద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉప సంహరణలను మూడు కేటగిరీలుగా విభజించారు.

కేటగిరీ-1 :

ఈపీఎఫ్ చందాదారుగా చేరిన తర్వాత 12 నెలల సేవ పూర్తి చేసిన ఉద్యోగులు అనారోగ్యం, విద్య, వివాహం వంటి అవసరాల కోసం ఉప సంహరణలు చేసుకోవచ్చు.

అనారోగ్యం కోసం ఏడాదికి మూడుసార్లు

విద్య కోసం మొత్తం సేవా కాలంలో పదిసార్లు

వివాహం కోసం ఐదుసార్లు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

కేటగిరీ-2 :

గృహ అవసరాలకు సంబంధించిన ఉపసంహరణల కోసం కనీసం 12 నెలల చందా చెల్లింపు సేవ ఉండాలి.

ఇంటి కొనుగోలు, నిర్మాణం, గృహ రుణ చెల్లింపు లేదా మరమ్మతుల కోసం ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

ఈ కేటగిరీలో మొత్తం సేవా కాలంలో ఐదుసార్లు ఉపసంహరణకు అనుమతి ఇచ్చారు. ఇప్పటి వరకు ఇది రెండుసార్లకే పరిమితం అయ్యేది.

కేటగిరీ-3 :

కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఒక సంవత్సరం సేవ పూర్తి కాకపోయినా ఉప సంహరణకు అనుమతి ఉంటుంది.

అయితే కనీసంగా ఉంచాల్సిన 25 శాతం నిల్వను మినహాయించి మిగిలిన మొత్తాన్ని మాత్రమే తీసుకోవచ్చు.

పూర్తి ఉపసంహరణకు అవకాశాలు : కొత్త పథకంలో ఉద్యోగులకు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో పూర్తి పీఎఫ్ ఉపసంహరణ చేసుకునే అవకాశం ఉంటుంది.

ఉద్యోగి 55 సంవత్సరాలు పూర్తి అయినప్పుడు

ఆ వయసు కన్నా ముందే ఉద్యోగాన్ని వదిలిపెట్టినప్పుడు

విదేశాల్లో ఉద్యోగం కోసం వెళ్లినప్పుడు

ఉద్యోగం నుంచి తొలగించిన సందర్భంలో

ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగి తన భవిష్య నిధి ఖాతాలో ఉన్న మొత్తం నిల్వను ఉపసంహరించుకోనే అవకాశం ఉంటుంది.

యజమానులపై కఠిన నిబంధనలు : ఈపీఎఫ్-2026లో యజమానులపై కూడా కఠిన నిబంధనలు విధించారు. యజమాని పీఎఫ్‌కు చెల్లించాల్సిన తన వాటాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యోగి వేతనం నుంచి మినహాయించకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే యజమాని చెల్లించిన వాటాను ఉద్యోగి నుంచి తిరిగి తీసుకునే ప్రయత్నాలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నిర్ణయం ఉద్యోగుల హక్కులను రక్షించడంలో కీలకంగా భావిస్తున్నారు.



# మినీ మాల్దీవులుగా
# కృష్ణా నది బ్యాక్ వాటర్స్..

(హైదరాబాద్)

వీకెండ్‌లో ఎక్కడికైనా ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా.. వరుస సెలవుల్లో మాల్దీవులు లాంటి ప్రదేశాలకు వెళ్లాలని అనుకుంటున్నారు.. తెలుగు రాష్ట్రాలు దాటి ఎక్కడికి వెళ్లినా ఖర్చుతో కూడుకున్న యాత్రే అవుతుంది. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉండే వారు తక్కువ బడ్జెట్‌లో మాల్దీవులను చూసి ఫీలింగ్ పొందడానికి ఓ ఆహ్లాదకరమైన ప్రదేశం ఉంది. అదే తెలంగాణ మినీ మాల్దీవులు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సోమశిలను తెలంగాణ మినీ మాల్దీవులుగా పిలుస్తారు. జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక ప్రాంతంగా సోమశిలకు అవార్డు కూడా దక్కింది.కృష్ణా నది బ్యాక్ వాటర్స్ అందాలతో ముస్తాబైన ఈ ప్రాంతం, ఇప్పుడు పర్యాటకులకు మినీ మాల్దీవులుగా మారిపోయింది. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ సమీపంలో ఉన్న సోమశిల గ్రామం వద్ద కృష్ణా నది ఒక సముద్రాన్ని తలపిస్తుంది. శ్రీశైలం డ్యామ్ బ్యాక్ వాటర్స్ ఇక్కడ భారీ జలాశయంగా కనిపిస్తాయి.

నల్లమల అటవీ శ్రేణుల మధ్యలో ఈ నీటి ప్రవాహం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తోంది. నగర జీవన ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలనుకునే వారికి సోమశిల ఒక ఫర్ఫెక్ట్ డెస్టినేషన్ అని చెప్పొచ్చు.సోమశిల ప్రాంతాన్ని పర్యాటకులను మంత్రముగ్ధులను చేసేలా తీర్చిదిద్దారు. ఒక్కసారి ఈ ప్రాంతాన్ని సందర్శిస్తే.. మళ్లీమళ్లీ రావాలనిపించేలా ఈ ప్రాంతంలో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులు కల్పించారు. నది తీరాన నిర్మించిన హరిత రిసార్ట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. నదికి ఎదురుగా ఉండే కాటేజీల కిటికీల నుంచి చూస్తే నీటి అలలు పాదాలను తాకుతున్నాయా..? అన్నంత దగ్గరగా ప్రకృతి కనిపిస్తుంది. ఇక్కడ బోటింగ్ ప్రయాణం అత్యంత సాహసోపేతంగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. కొండల మధ్య నీటిలో పడవలో ప్రయాణిస్తుంటే తియ్యని అనుభూతి కలుగుతుంది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న క్రూయిజ్ బోట్లు పర్యాటకులను అద్దాల మఠ్రి వంటి సమీప ప్రాంతాలకు తీసుకెళ్తాయి.సోమశిల కేవలం విహారయాత్రకే పరిమితం కాదు.. ఆధ్యాత్మిక ప్రాంతం కూడా.

ఇక్కడ వ శతాబ్దానికి చెందిన సుప్రసిద్ధ శ్రీ లలిత సోమేశ్వర స్వామి దేవాలయం కూడా ఉంది. 12 జ్యోతిర్లింగాలకు ప్రతీకగా ఇక్కడ 12 శివలింగాలు కొలువై ఉండటం విశేషం. ప్రతీ సంవత్సరం పుష్య బహుళ అమావాస్య రోజున ఇక్కడ జరిగే జాతరకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. కృష్ణా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు.సోమశిల ప్రాంతం హైదరాబాద్ నుంచి సుమారు 170 నుంచి 180 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సొంత వాహనాల్లో వచ్చేవారు కొల్లాపూర్ మీదుగా ఈ ప్రాంతానికి చేరుకోవచ్చు. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో విదేశీ పర్యాటక అనుభూతిని పొందవచ్చునని ఇక్కడికి వచ్చే పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీకెండ్స్‌లో పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండడంతో హరిత రిసార్ట్స్‌లో బస చేయాలనుకునేవారు ముందుగానే ఆన్‌లైన్ బుక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ప్రొటీన్ లోపం ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..?



ప్రొటీన్ అనేది అత్యంత ముఖ్యమైన స్థూల పోషకం. ప్రొటీన్ కేవలం కండరాల నిర్మాణానికి మాత్రమే తోడ్పడదు. శరీరంలోని ప్రతి కణం, కణజాలం, అవయవాల పనితీరుకు అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కండరాల బలహీనత:** ఈ కండరాల బలహీనత అనేది ప్రొటీన్ లోపానికి అత్యంత స్పష్టమైన సంకేతం. శరీరానికి తగినంత ప్రొటీన్ అందనప్పుడు అది తన కండర కణజాలాలను విచ్ఛిన్నం చేసి అవసరమైన అమైనోఆమ్లాలను పొందుతుంది. దీనివల్ల కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు.

**రోగనిరోధక వ్యవస్థ బలహీనం:** మన రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారవుతాయి. కాబట్టి ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, తరచుగా అనారోగ్యాల బారిన పడటం లాంటివి సంభవిస్తాయి.

**జుట్టు సమస్యలు:** జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయారవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం,విపరీతంగా రాలిపోవడంలాంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు జుట్టు రంగు కూడా మారిపోయే అవకాశం ఉంది.

**చర్మ సమస్యలు:** ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారితీస్తుంది. కొల్లాజెన్, ఎలాస్టిన్ అనే ప్రొటీన్లు చర్మం స్థితిస్థాపకతకు, ఆరోగ్యానికి అవసరం. ఈ కొల్లాజెన్, ఎలాస్టిన్ లోపంతో చర్మ సంబంధ సమస్యలు వస్తాయి. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

**గోర్లు పెలుసుబారడం:** చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసు గామారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి.

**ఎడీమా (వాపు):** ఎడీమా శరీరంలో ద్రవ సమతుల్యత లోపంవల్ల వస్తుంది. ప్రొటీన్‌లు రక్తంలో ప్లాస్మా ఆంకోటిక్ పీడనాన్ని నిర్వహించడంలో సాయపడతాయి. ఈ పీడనం రక్తనాళాల నుంచి కణజాలంలోకి ద్రవం లీక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ప్రొటీన్ లోపంవల్ల ఈ పీడనం తగ్గుతుంది. ఫలితంగా ద్రవం కణజాలాలలో పేరుకుపోయి కాళ్లు, చీలమండలు, పాదాలు, చేతుల్లో వాపు వస్తుంది.

**బలహీన ఎముకలు:** ప్రొటీన్ ఎముకల ఆరోగ్యంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. ఇది కాల్షియం శోషణ, ఎముకల సాంద్రతకు సాయపడుతుంది. తగినంత ప్రొటీన్ లేకపోతే ఎముకలు బలహీనపడి వాటిలో పగుళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.

**బరువు పెరగడం:** ప్రొటీన్ శరీరానికి సంతృప్తిని పెంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. ప్రొటీన్ తక్కువగా ఉండే ఆహారం తీసుకున్నప్పుడు ఆకలి ఎక్కువగా ఉంటుంది. దాంతో అతిగా తింటాం. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉంది.

**శక్తి హీనత:** ప్రొటీన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన అలసట, బలహీనత, తల తిరగడం లాంటి సమస్యలు సంభవిస్తాయి.

**ఎంత ప్రొటీన్ అవసరం..?:** ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ప్రతి కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. అయితే నిత్యం వ్యాయామం చేసేవారికి, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, వృద్ధులకు, కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ప్రొటీన్ అవసరం కొంత ఎక్కువగా ఉంటుంది.

**ప్రొటీన్ రిచ్ ఫుడ్స్:** మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పప్పులు, బీన్స్, చిక్కుళ్ళు, కాయధాన్యాలు, గింజలు లాంటి వాటిలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

# గుండె బలహీన పడిందనేందుకు ప్రధాన సంకేతాలు



హృద్రోగ లక్షణాలంటే మనకు సాధారణంగా ఛాతిలో నొప్పే గుర్తుకు వస్తుంది. అయితే, ఆహారం అరగకపోవడం, దగ్గు, గాయాలు వంటివి కూడా ఛాతి నొప్పికి కారణంగా కావచ్చు. ఇక గుండె బలహీన పడిందనేందుకు ఇతర అనేక లక్షణాలు కూడా ఉన్నాయి. మరి అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటే అనుమానించాల్సిందే. గుండెకు రక్తప్రసరణ తగ్గినప్పుడు ఊపిరితిత్తుల్లో నీరు పేరుకుంటుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి. తగినంత రెస్టు తీసుకున్నా కూడా నీరసం వదలట్లేదంటే గుండె బలహీనపడిందని అర్థం. గుండె ద్వారా కండరాలు, ఇతర శరీర భాగాలకు ఆక్సిజనేటెడ్ రక్తం తగినంతగా సరఫరా కాకపోతే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుంది. మెట్లు ఎక్కాలన్నా, బరువైన వస్తువులు మోసుకెళ్లాలన్నా ఇబ్బందులు ఎదురవుతాయి. ఎంత రెస్టు తీసుకున్నా నిత్యం నీరసం వేధిస్తోందంటే వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో రక్తప్రసరణ సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండాలి. గుండె బలహీనపడ్డ సందర్భాల్లో రక్తాన్ని ఇతర భాగాలకు పూర్తిస్థాయిలో పంప్ చేయలేదు. దీంతో, శరీర భాగాల్లో పలు చోట్ల నీరు (ఫ్లూయిడ్స్) పేరుకుంటుంది. దీన్ని వైద్య పరిభాషలో ఎడిమా అని అంటారు. కాళ్లు, మడమల్లో వాపునకు ఎడిమానే కారణం. ఒకే చోట కదలకుండా కూర్చొంటే ఈ వాపు మరింత ఎక్కువ అవుతుంది. ఎడిమా ఉన్నప్పుడు ఒక్కోసారి దిగువ శరీర భాగం మొత్తం బరువుగా అనిపిస్తుంది. గుండె చలనంలో మార్పులపై నిత్యం దృష్టి పెట్టిఉంచాలి. గుండెఆరోగ్యానికిఇది ప్రధాన సంకేతం. గుండె చలనంలో అసాధారణ మార్పులు (ఎరిథ్మియా), దడ ఎక్కువ గా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. గుండె బలహీనప డ్డప్పుడు మెదడుకు కూడా రక్త సరఫరా తగ్గుతుంది. ఫలితంగా తలతిరగటం, స్పృహతప్పడం, నిత్యం మత్తుగా ఉండటం వంటి సమస్యలు మొదలవుతాయి. కాస్త శ్రమ పడ్డా కూడా శరీరం వణుకుతున్నట్టు అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే గుండె బలహీనపడుతున్నట్టుగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ%ొ% ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.

శరీర విధులపై ప్రభావం: థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ: థైరాయిడ్ గ్రంథి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3, టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంల్ 0.35-5.50 సిఎల్ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరాయిడిజం' సమస్యల భారిన పడతారు.

డాక్టర్‌ను సంప్రదించటం మేలు: థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఎసి) పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. తగినంతగా అయోడిన్, థైరాయిడ్ హార్మోన్‌ను కలిగి ఉండడం (థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి కావడానికి అయోడిన్ ఎంతో అవసరం. ఆహారంలో అయోడిన్ తగినంత లేకపోతే థైరాయిడ్ హార్మోన్ అనేది అవసరమైనంత విడుదల కాదు, దీంతో థైరాయిడ్ గ్లాండ్ కూడా వాపుకు గురవుతుంది). థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న వారు శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. డాక్టర్ సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిడి, ఆందోళనలను అదుపులో ఉంచుకోవాలి. వైద్యులు సిఫారసు చేసిన ట్యాబ్లెట్లను ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసుకోవాలి. థైరాయిడ్ టాబ్లెట్ వేసుకున్నాక ఇతర టాబ్లెట్స్ వేసుకోకూడదు. థైరాయిడ్ టాబ్లెట్లకు ఎండ తగలడం వలన కూడా వాటి ప్రభావం తగ్గిపోగలదు. కాబట్టి వాటిని ఎండ తగలని స్థలంలో పెట్టుకోవాలి.

# ఆశాదీపం



రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు. రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు. ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు. మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు. ఆ రోజు రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసిం చాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం

## మార్చి 8.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం




అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగ స్వామ్యాన్ని పెంచడంతో పాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుంటున్నా, నేటికీ మహిళ లు అనేక సమస్యల వలయంలో కొట్టు మిట్టా డుతునే ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక ఉద్యమం నేపథ్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారం లోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిం చాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జ ర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం – శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్యధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటున్నారు. 1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతు న్నాయి. రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కో వడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది.

భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఏ)(ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యాంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది.

సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకు నేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది.

498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహిం చినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ – మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది.

పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376–బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది.

స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్

# ఆల్ ఇండియా ఐ.పీ.ఎస్ ర్యాంకు సాధించిన గుండు అఖిలేష్ అభినందించిన స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు





**వరంగల్**

31 డివిజన్ న్యూ శాంపేట గ్రామస్తులు గుండు శివకుమార్ సరస్వతి తనయుడు గుండు అఖిలేష్ ఆలిండియా ఐ.పీ.ఎస్ 462 ర్యాంక్ సాధించిన సందర్భ ముగా.. వారి నివాసంకి వెళ్లి అఖిలేష్ ని వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్క రించి బొకే ఇచ్చి స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ,గుండు అఖిలేష్ పట్టుదలతో చదివి ఇంత మంచి ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉందని న్యూ శాంపేట గ్రామా బిడ్డగా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించు కోవాలని ఉన్నంత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను గౌరవాన్ని నిలబెట్టినందుకు, అఖిలేష్ అభినందిస్తూ,వారికి వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఈఆర్సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్





**హనుమకొండ**

తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్, డాక్టర్ దేవరాజు నాగార్జున్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యుత్ సంబంధిత అంశాలపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో చేపట్టిన బహిరంగ విచారణ నిమిత్తం హనుమకొండ లోని హరిత కాకతీయకు చేరుకున్న జస్టిస్ నాగార్జున్ ను కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు,పూల మొక్కల ను అందజేశారు.

# ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక లో భాగంగా..నాలుగు దశల్లో వైద్య శిబిరాలు..

## డి ఎం హెచ్ ఓ డాక్టర్.. ఏ. అప్పయ్య

**హనుమకొండ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి ఆరవ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నాలుగు దశలలో వైద్య శిబిరములు ,వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం సన్నద్ధత, అవగాహన కార్యక్రమాలు, అలాగే ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అంశ మునకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు. మొదటి దశలో ఈనెల ఆరవ తేదీ నుండి 31 వరకు స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహిస్తున్న వైద్య శిబిరములను ప్రజలు వినియోగిం చుకోవాలని డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.అప్పయ్య సూచించా రు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో నిర్వహించే ఈ ప్రత్యేక వైద్య శిబిరములలో ఎంజీఎం ఆసుపత్రి మరియు ప్రసూతి ఆసుపత్రిల నుండి స్త్రీ వైద్య నిపుణులు ,పిల్లల వైద్య నిపుణులు ,జనరల్ ఫిజీషి యన్,కంటి వైద్య నిపుణులు ఎముకల వైద్య నిపుణులు జనరల్ ఫిజీషియన్ లు సేవలందిస్తారని అలాగే అవసరమైన అన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడతాయని, ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆర్బిఎస్కే బృందాల ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు చెందిన స్పెషలిస్ట్ పిల్లల వైద్య నిపుణులు ,కంటి వైద్య నిపుణులు దంత వైద్య నిపుణులు, విద్యా ర్థులకు బాలికల రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో వీరితోపాటు స్త్రీ వైద్య నిపుణులు వైద్య పరీక్షలు ,అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడమే కాకుండా సిపిఆర్ పై కూడా అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.




ఈరోజు అయినవోలులో పి హెచ్ సి లో నిర్వహించిన మొదటి వైద్య శిబిరం వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగ రాజు ప్రారంభించడం జరిగిందన్నారు జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా 7 న కడిపి కొండ పిహెచ్సీలో,9 న కమలాపూర్, 10 న కొండపర్తి,11 న ముల్క నూర్,12 న శాయం పేట,13 న సిద్దాపూర్,14 న ఉప్పల్,16 న వేలేరు,17 న దామెర,18న హసన్పర్తి 20 న వంగర ,23 న రాయపర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వైద్య శిబిరంలు నిర్వహించబడతాయన్నారు. అలాగే పట్టణ పరిధిలో 24 న బోడగుట్ట లో 25 న లష్కర్ సింగారం ,26 న పెద్దమ్మ గడ్డ 28 న పోచమ్మ కుంట శాయం పేట30 న సోమిడి మరియు వడ్డేపల్లి,31 న తిరిగి పోచమ్మ కుంట వడ్డేపల్లిలో ఈ ప్రత్యేక వైద్య శిబిరంలు నిర్వహించ బడతాయి.

మహిళ సమాఖ్య లకు చెందిన సభ్యులకు 30 రకాల నిర్ధారణ పరీక్షలు కూడా జరుపబడతాయని కావున సంబంధిత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ క్యాంపులలో మరింత ఉన్నత మైన సేవల కోసం రెఫర్ చేసినటువంటి వారిని ప్రత్యేకంగా నమోదు చేసుకుని తగిన ఫాలోఅప్ సేవలు అందించడం జరుగు తుందన్నారు. అలాగే గర్భాశయ ముకద్వార క్యాన్సర్ నివారిం చేందుకు 14 సంవత్సరముల బాలికలు అందరికీ ఈనెల 8 నుంచి హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని ముందుగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అనుమకొండలో ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుంద న్నారు.

# న్యూ శాయంపేట గ్రామంలో అగ్ని ప్రమాదంతో ఇల్లు పూర్తిగా దగ్ధం..





**వరంగల్**

31 వ డివిజన్ న్యూ శాయంపేట గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పూలే నగర్ కాలనీకి సంబంధించిన శనిగరం సరోజన ఇల్లు గ్యాస్ సిలిండర్ లికై పూర్తిగా భారీ మంటలతో ఇల్లు మొత్తం పూర్తిగా ఆనవాలు లేకుండా దగ్ధం అయింది..

ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మంద సంపత్, శివరాత్రి యాకయ్య తో తక్షణమే దగ్ధమైన ఇంటికి సంబంధించిన కుటుంబ సభ్యులను పరామ ర్శించి వారి కుటుంబానికి ఐదువేల రూపాయలను ఆర్థికంగా సహాయం చేశారు. మరియు వారి కుటుంబానికి అండ దండగా ఉంటానని మాట ఇచ్చారు..ఎలాంటి అవసరం ఉన్నా నేను ఉన్నానని మర్చి పోవద్దని వారికి హితవు పలికారు..

ఈ కార్యక్రమంలో ఎనుగంటి కుమార్ దాసరి నరేష్ శివరాత్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి





**జనగామ**

నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య, జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మహబూబాద్ మాజీ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై మాజీ శాసన సభ్యులు పెద్ది దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

# ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాదు.. ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలు..

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని





**వరంగల్**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 59 వ డివిజన్ వికాస్ నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభయాంజనేయ స్వామి పునఃప్రతిష్ట మహోత్స వం కూడా ఘనంగా నిర్వహిం చారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే నాయిని పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతో షాలతో జీవించాలని స్వామి వారిని ప్రార్థించారు. అనంతరం 58వ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాల యానికి దక్షిణ గోపుర నిర్మా ణానికి భూమి పూజ కార్యక్ర మం సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భూమి పూజలో పాల్గొని నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహ కులకు సూచించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం వేడుకలు..





**పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ సాంబశివ దేవాలయం ఆవరణ లో శ్రీ గంగా భవాని సమేత శ్రీ సాంబశివ కళ్యాణం వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగ జరిగాయి, పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించారు, మొక్కులు చెల్లించుకున్నారు.. అర్చకులు పారువెల్ల రమేష్ శర్మ కళ్యాణి దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు సాయి ప్రణవ్ శర్మ , మల్లికార్జున్ శర్మ , చంద్రశేఖర్ శర్మ, లక్ష్మణ్ శర్మ, వల్ల కొండ మహేష్ , రామన్న శర్మ, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, పురం శ్రీ రాజ్ చక్రవర్తి , అభిషేక్ శర్మ , వైష్ణవి , శివపార్వతుల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఆలయ చైర్మన్ పల్లా సదా లక్ష్మీ మురళీధర్ దంపతులతో పాటు పలువురు దంపతులు స్వామి వారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమం చైర్మన్ పల్లా మురళీధర్ , పల్ల శరత్ ల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి, కళ్యాణ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు..

# వెంకటాపూర్ ఎంపీపీఎస్‌లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**పెద్దపల్లి**

మంథని మండలం ఎంపీపీఎస్ వెంకటాపూర్‌లో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయురాలు శారద, సర్పంచ్ తోట పోచయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఉపసర్పంచ్ సాయికుమార్, సీఆర్పీ మల్లన్న తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట పోచయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఒకే తరగతి గది ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని తెలిపారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అదనపు తరగతి గదుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీఆర్పీ మల్లన్న మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడానికి గ్రామ ప్రజలు, సర్పంచ్, ఉపసర్పంచ్ కలిసి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను అభినందించారు.

# నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ నల్లజెండాల ప్రదర్శన..



**నిజామాబాద్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంల మాదిగలకు రాజ్య సభ సీటు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు రాజ్యసభలో ఒక సీటు కల్పించడంలో మోసం చేసినందుకు నిరసనగా ఈ రోజు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లజెండాల ప్రదర్శన చేయడం జరిగింది..

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిత్యం మాదిగలకు మోసం చేస్తూనే ఉందని తెలియజేయడం జరిగింది 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 3 ఎస్సి రిజర్వుడు స్థానాలు ఉంటే ఒకటి అంటే ఒకటి కూడా మాదిగలకు ఇవ్వకుండా మోసం చేసింది తెలంగాణ రాష్ట్రంలో 12% ఉన్న మాదిగలకు వర్గీకరణ చట్టం ప్రకారం 11% రావాల్సింది ఉండగా కూడా 9% ఇచ్చి మాదిగలకు మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలియజేయడం జరిగింది.

ఈ సమయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలకు జనాభా ప్రకారం 11% రిజర్వేషన్లు కల్పించాలని పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో నిరసన దీక్షలు చేయడం జరిగిందని గుర్తు చేయడం జరిగింది పార్లమెంట్ లో ఇదివరకే 7 రెడ్డి కులస్తులు ఉన్న కూడా రేవంత్ రెడ్డి తన సొంత మిత్రుడైన వేం నరేందర్ రెడ్డి కి మళ్లీ చోటు కల్పించడం అంటే ఇది ప్రజా పాలన కాదు రెడ్ల పాలన అని తెలుస్తోంది కొంచెం కూడా సామాజిక న్యాయాన్ని పాటించకుండా రెడ్ల పాలనను కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాదిగలకు మోసం చేసినందుకు రేపటినుండి ఈ నెల 13 వరకు వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తామని సమాజంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ఎండగడదామని హెచ్చరించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎం ఎస్పీ జిల్లా అధ్యక్షుడు సరికెలా పోశెట్టి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గంగమల్ల నాగభూషణం ఎం ఎం ఎస్ జాతీయ నాయకులు యమునా మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసిం గారి భూమయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారం రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు మహేష్ మాదిగ మోహన్ మాదిగ సత్యం మాదిగ అనిల్ మాదిగ సామాజిక ఉద్యమ నమస్కారములతో తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు పట్టణాల అభివృద్ధే లక్ష్యం ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**మహబూబాబాద్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై మరిపెడలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులతో పాటు ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తుందని . ఈ ప్రణాళిక ద్వారా గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు వివరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని . ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటామని. అలాగే పట్టణాల్లో శుభ్రత, తాగునీరు, రహదారులు, కాలువలు, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజా పాలనలో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని 99 రోజుల ప్రణాళిక విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, నూతన వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ అఫ్జల్, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, నల్లు శ్రీకాంత్ రెడ్డి, అల్వాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, గుండగాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, భాష్పాంగు రవికాంత్, కొంపల్లి సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జర్పుల విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కిట్లు పంపిణీ..



**సిద్దిపేట**

బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య సామాగ్రి కిట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బిగుళ్ల మోహన్ ఆధ్వర్యంలో గ్రామంలో పనిచేస్తున్న ఆరుగురు పారిశుద్ధ కార్మికులకు ఈ కిట్లను అందజేశారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడుతున్న కార్మికుల సేవలు ఎంతో గొప్పవని సర్పంచ్ పేర్కొన్నారు. వారి ఆరోగ్యం కాపాడుకోవడం కూడా ఎంతో ముఖ్యమని, అందుకే గ్రామపంచాయతీ తరఫున ఆరోగ్య సామాగ్రి కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు భద్రతా నియమాలు పాటిస్తూ పనులు చేయాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తమ పాత్రను కొనసాగించాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేషి వినీత్, గ్రామ కార్యదర్శి రాకేష్, వార్డ్ సభ్యులు మంకాల మోహన్, పబ్బతి విజయశంకర్, నిషాని అనిల్, ఒగ్గు కానుకయ్య, వేదిరే రాజయ్య, వేదిరే మనీషా సతీష్ తదితర గ్రామపంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.



# భగత్‌నగర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం భవనానికి భూమిపూజ

## సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా భవనం

### ముఖ్య అతిథులుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి, నరహరి జగ్గారెడ్డి, బండ గోపాల్ రెడ్డి, కసిరెడ్డి రాజిరెడ్డి

**(కరీంనగర్)**

కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్ పరిధిలోని రామచంద్రాపూర్ కాలనీ రోడ్ నెంబర్--21లో భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న సంఘ భవనానికి ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. సంఘ సభ్యులు, స్థానిక ప్రజల సమక్షంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆర్‌బీవీఆర్‌ఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి,,ఆర్‌వీవీఆర్‌ఆర్ ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కసిరెడ్డి రాజిరెడ్డి హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు ప్రత్యేక పూజలు నిర్వహించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత ఇది సమాజానికి ఎంతో ఉపయోగపడే కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. వివిధ సామాజిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ భవనం వేదికగా మారుతుందని చెప్పారు. సమాజంలోని యువతకు మార్గదర్శకత్వం కల్పించడం, విద్యా మరియు సేవా కార్యక్రమాలను విస్తరించడంలో సంఘం కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు.

సంఘం సభ్యుల ఐక్యతతో ఈ భవన నిర్మాణం విజయవంతంగా పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సేవా దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కసిరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం తమకు ఎంతోకాలంగా ఉన్న కల అని చెప్పారు. సంఘ సభ్యుల సహకారంతో ఈ భవనం నిర్మాణాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఈ భవనం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఉపయోగపడే విధంగా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని భవన నిర్మాణానికి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమం అనంతరం అతిథులను సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి ఇనుకొండ నాగేశ్వర్రెడ్డి ఎడబోయిన రామకృష్ణారెడ్డి పూర్ణచంద్రారెడ్డి పాశం రాజిరెడ్డి పింగిలి రాజిరెడ్డి పరిపాటి తిరుపతిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి గోపు ఆదిరెడ్డి వాడె భగవాన్ రెడ్డి దొనపాటి కిషన్ రెడ్డి కర్ర శ్రీనివాస్ రెడ్డి ముసుకుల విద్యాసాగర్ రెడ్డి తిరుపతిరెడ్డి సామ తిరుపతిరెడ్డి సింగిరెడ్డి రవీందర్ రెడ్డి సింగిరెడ్డి కర్ణాకర్ రెడ్డి గంకిడి దేవేందర్ రెడ్డి మట్ట భాస్కర్ రెడ్డి కాసం రాజిరెడ్డి గోపాల్ రెడ్డి కంది దామోదర్ రెడ్డి కొమ్మెర రాజిరెడ్డి గుడిపాటి రమణారెడ్డి గజేందరు రెడ్డి గోపు మల్లారెడ్డి గోపు సురేందర్ రెడ్డి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి రాజ వర్ధన్ రెడ్డి కొప్పురపు రాజేందర్ రెడ్డి కోట సురేందర్ రెడ్డి కేతిరెడ్డి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ధర్మారంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం..

**(పెద్దపల్లి)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వొడ్నాల శంకరయ్య ఆధ్వర్యంలో ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయం ఆవరణలో పచ్చని పందిరి ఏర్పాటుతో ఉత్సవం ప్రారంభమైంది. శుక్రవారం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు . అనంతరం ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు .ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

# పుష్కర ఏర్పాట్లకు అధికారుల సహకారాన్ని కోరిన నాగరాజు..



**జగిత్యాల**

వచ్చే సంవత్సరం జరగబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండడం కోసం మండల అధికారులను ఆశ్రయించి తమ వంతు సహకారాన్ని అందించాలని శ్రీ రామలింగేశ్వర త్రికూట ఆలయ కమిటీ చైర్మన్ పందిరి నాగరాజు మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీకాంత్, ఎస్సై అనిల్ లను కలిసి వారి వంతు సహకారాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రధాన కార్యదర్శి జమాల్, కోశాధికారి బండి రాజు,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బొల్లారం మురళి, కార్యవర్గ సభ్యులు పనస నాగరాజు, కటికల గంగాధర్, పడకంటి వెంకటేష్,శీలం రవి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోతంగల్ మండల కేంద్రంలోని పోతంగల్ గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి భూమి పూజ..



**నిజామాబాద్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని పోతంగల్ గ్రామంలో డ్వాక్రా పొదుపు మహిళ సంఘాల భవనం కోసం గ్రామ సర్పంచ్ తో పాటు స్థానిక రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు కలిసి భూమి పూజ చేశారు మండలంలో మొత్తం 15 భవనాలు మంజూరు కాగా ఈ భవనం ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య బజరంగ్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో భవనాల కొరకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి డ్వాక్రా మహిళ పొదుపు సంఘాల భవన నిర్మాణం కు నిధులు మంజూరు చేసినందుకు మహిళ సంఘాల కమిటీ సభ్యుల తరఫున గ్రామపంచాయతీ పాలకవర్గ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మహిళ సంఘ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజీవ్..

**జగిత్యాల**

మల్లాపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘ భవనానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజీవ్ భూమి పూజ చేసి తదనంతరం వారు మాట్లాడుతూ మహిళ సాధికారతే ధ్యేయంగా ముందుకు సాగాలని వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీకాంత్, ఏ పి ఎం విమోచన, సిసి లు లక్ష్మీరాజం ,పుష్పలత, నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవ మల్లయ్య, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గం,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన..

## బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్




**హనుమకొండ**

చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ ఎస్టీ ప్రజలను మోసం చేసి, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొన్న శిల్పకళావేదికలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల చేత సన్మానం చేయించుకుంటున్నారని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీలకు ఏం చేశారో శిల్ప కళా వేదికగా ఎస్సీ ఉద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

12 లక్షల ఆర్థిక సాయం,18 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల హామీలు ఏమయ్యాయో వివరణ ఇవ్వాలని రేవంత్ రెడ్డిని నిలదీశారు. హనుమ కొండలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరుతో ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేసే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపిం చారు.కాంగ్రెస్ పాలనలో ప్రగతే లేనప్పుడు,ప్రగతి ప్రణాళిక ఎందుకంటూ ఎద్దేవా చేశారు. రాంజీ నగర్ గ్యాంగ్ అటెన్షన్ డైవర్ట్ చేసి బంగారం ఎత్తుకోపోయినట్టు..ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చే కార్యక్రమమే ప్రగతి ప్రణాళిక కార్యక్రమమని స్పష్టం చేశారు.రెండున్నరేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజల దృష్టిని మార్చే ప్రయత్నమే చేస్తుంది. కాళేశవరం కూల్చి పిసి ఘోష్ కమీషన్ వేసింది. విద్యుత్ కుంభకోణం జరిగిందని చెప్పి, జస్టిస్ నరసింహరెడ్డి కమీషన్ వేసి కాలయాపన చేసింది. మొబిలిటీ వ్యాలీ పేరుతో రాష్ట్ర స్థాయిని పెంచాలని చూస్తే, కేటిఆర్ పై ఫార్ములా ఈ రేస్ కేసు పెట్టారు.నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని నిలదీసినందుకు హరీష్ రావు పైన కేసులు పెట్టారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సుదీర్ఘంగా ధారావా హికలా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రతి చేసే పనులే, 99 రోజుల ప్రణాళికలో చేయాలని చెపుతున్నారు.

సానిటేషన్, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడం,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి మొదలైనవి అన్ని అధికారులు రోజూ చేసే పనులు.అందుకె ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది ప్రభుత్వం. కొత్తగా 99 రోజుల ప్రణాళికలో ఏముంది. కాంగ్రెస్ పాలకులు ఇంకా పరిపాలన ఎలా చేయాలో నేర్చుకోవడం లేదు. అధికారు లందరూ పాలకుల చుట్టూ తిరిగేలా ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమం రూపొం దించారన్నారు.కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు,ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. కేసిఆర్ పదేళ్ల పాలనలో అనేక విప్లవాత్మక పథకాలు పెట్టి ప్రగతి సాధించారు. ఆనాటి ప్రగతి గురించి దేశవ్యాప్తంగా చర్చించుకున్నారు.కళ్యాణలక్ష్మి, రైతు బంధు, మన ఈరు మన బడి,మిషన్ భగీరథ, దళిత బంధు, ఇలా ఎన్నో పథకాలు పెట్టారు కేసిఆర్.ఈ రోజు మానుకోటలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వచ్చారు.

కొత్వాల్ గూడలో రాఘవ కన్ స్ట్రక్షన్స్ పేరుతో గుట్టలు నాశనం చేసి కంకర సప్లయ్ చేస్తూ,రాష్ట్ర వనరులను దోచుకుంటూ ప్రగతి గురించి మాట్లాడుతారా? రాష్ట్రంలో ఇతర క్రషర్లకు వివిధ రకాలైన అనుమతులు లేవని అధికారులు నోటీసులు ఇస్తున్నారు, కానీ పొంగులేటికి చెందిన క్రషర్ కంపెనీలకు ఎందుకు ఇవ్వడంలేదు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ పేరు రాసి ఉన్న కంటైనర్లకు... బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారని రాత్రికి రాత్రే కలర్ వేసి తూడ్చే ప్రయత్నం చేశారు.పేర్లను తుడిచినట్టుగా,మీరు చేసిన దోపిడి తురువలేరని, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక..

**జగిత్యాల**

సుస్థిర, స్వచ్ఛమైన గ్రామాన్ని ఏర్పరచుకోవడంలో భాగంగా ప్రభుత్వం ప్రణాళికలను ఏర్పరచుకొని ప్రభుత్వ సంబంధమైన అన్ని శాఖలను సమన్వయం చేస్తూ వాటి అవసరాలు,వారి సేవలను ప్రజల మధ్యలో ఉంచడం కోసం లక్షణాన్ని ఏర్పరచుకొని పనిచేస్తున్నామని అధికారులు తెలియజేశారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ,ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీకాంత్ ,ఎం పి ఓ జగదీష్, సెక్రటరీ శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, పూంద్ర శ్రీనివాసరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులతో ప్రతిజ్ఞ

**హనుమకొండ**

హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 63వ డివిజన్ లో గల శ్రీ వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న 63 డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి తో పాటు మార్కెట్ చైర్మన్ నిషాని బిక్షపతి ఏసు నాదం విజయ్ చిన్న సానిటరీ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ మరియు డివిజన్ జవాన్లు సురేందర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# నిధుల కోసం మంత్రి జూపల్లికి విన్నపం

## వినతి పత్రమిచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,కంది శ్రీనివాస రెడ్డి

**(ఆదిలాబాద్)**

ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర టూరిజం ,ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ను మున్సిపల్ చైర్మన్ బండారు అనూష,ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. స్థానిక పెన్ గంగా వసతి గృహం వద్ద ఆయనకు మున్సిపల్ సమస్యలపై విన్నవించారు. ఆదిలాబాద్ మునిపల్ అభివృద్ధి కోసం 100 కోట్లను మంజూరు చెయ్యాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# గజదొంగ "చౌహన్ రవి" పై పీడీ యాక్ట్ నమోదు..



**(ఆదిలాబాద్)**

ఆదిలాబాద్ జిల్లా మావల ప్రాంతానికి చెందిన అలవాటుగా గృహ చోరీలకు పాల్పడుతున్న చౌహన్ రవి (34) పై తెలంగాణ ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టం కింద జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేసినట్లు మావల సీఐ కర్రె స్వామి తెలిపారు. మావల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఆ ఉత్తర్వులు అమలు చేశారు. నిందితుడు చౌహన్ రవి ం/శీ బబన్ నివాసం కెఆర్కే కాలనీ, మావల. ఇతను అలవాటుగా దొంగతనాలకు పాల్పడే వ్యక్తిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు వరంగల్, రామగుండం, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కూడా అనేక కేసుల్లో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైంది. 2023 నుండి 2025 మధ్య కాలంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్ల చోరీలు, దుకాణాల దొంగతనాలు కలిపి మొత్తం 18 కేసుల్లో నిందితుడు పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. బెయిల్‌పై విడుదలైన తరువాత 2025 మే నుండి జూలై మధ్య కేవలం 9 వారాల్లోనే ఆదిలాబాద్ జిల్లాలో మరో 8 ఇళ్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది.

మావల, జైనాథ్, ఇచ్చోడ, ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళాలు పగులగొట్టి ఇళ్లలో చోరీలు చేయడం, దుకాణాల షట్టర్లు ఎత్తి నగదు అపహరించడం వంటి ఘటనల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు కలిపి లక్షల రూపాయల ఆస్తి అపహరించినట్లు తెలిపారు. ఇళ్లలో ఎవరూ లేని సమయాలను గమనించి, పూజలు, వేడుకలు లేదా ఇతర కార్యక్రమాలకు వెళ్లిన కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని ఇనుప రాడ్లతో తాళాలు పగులగొట్టి చోరీలు చేసినట్లు విచారణలో బయటపడింది. నిందితుడు ఆర్య హన్మంత్ దేవకర్, మార్కులే అనిల్ తదితరులతో కలిసి గ్యాంగ్‌గా పనిచేసినట్లు తెలిపారు. ఇంతకుముందు అనేకసార్లు అరెస్టై జైలుకు వెళ్లినా, బెయిల్‌పై విడుదలైన వెంటనే మళ్లీ చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతకు భంగం కలిగిస్తున్నాడని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ భావించి పీడీ యాక్ట్ కు సిఫార్సు చేసి, నిర్బంధం విధించినట్లు తెలిపారు. నిందితుడు చౌహన్ రవి ని ఆదిలాబాద్ జిల్లా జైలు నుండి హైదరాబాద్ చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు.

# ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



**(కరీంనగర్)**

లోయర్ మానేరు డ్యాం లో చేపలు పట్టుకునేందుకు వెళ్లిన మత్స్యకారుడు మేకల అజయ్ (28సం.) మార్చి 2 నాడు పెసరు జంపయ్య(30సం.) మార్చి 5వ తేదీ న ప్రమాదవశాత్తు తెప్ప బోల్తపడి మరణించడం బాధాకరమని ప్రభుత్వం ఆ కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, వెంటనే ఇవ్వాలని TMKMKS రాష్ట్ర ప్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సంఘం జిల్లా ప్ర.కార్యదర్శి జునగరి గణేష్, జిల్లా కోశాధికారి పప్పు సదానందం గార్లు డిమాండ్ చేశారు. గత ఐదు రోజులలో ఇద్దరు మత్స్యకారులు చనిపోవడంతో లోయర్ మానేయడం మత్స్యకారులందరూ భయాందోళనతో ఆందోళనతో ఉన్నారని, జిల్లా మత్స్యశాఖ అధికారులు కనీసం వెళ్లి పలకరించడం కానీ ధైర్యం చెప్పడం కానీ చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు...

ఈరోజు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జిల్లా కలెక్టర్ గారికి మరియు ఎఫ్ డి ఓ రామదాన్ గార్లకు వినతిపత్రం సమర్పించడం జరిగింది... దశాబ్ద కాలంగా చేపల వేటకు వెళ్ళిన మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణిస్తున్నప్పటికీ ప్రభుత్వం అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం కోసం నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 6 విడుదల చేసిందని నేటికీ అమలు కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ జీవోలే అమలు కాకుంటే సామాన్యులకు ఎలా న్యాయం జరుగుతుందన్నారు. మత్స్య శాఖ నిర్లక్ష్యం మూలంగా ప్రతి ఏటా ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ అరికట్టడంలో అధికారులు విఫలం చెందుతున్నారు. మత్స్య కార్మికులకు కావలసిన పరికరాలు పంపిణీ చేసి, పగడ్బందీ రక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

5 రోజుల వ్యవధిలోనే ఎల్ఎండి డ్యాంలో ప్రమాదవశాత్తు చేపల వేటకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి చెందడం బాధాకరమనీ వారి కుటుంబాలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 2026-27 బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయి, ఆ కుటుంబాలు ఎక్స్ గ్రేషియో నిధులను ఈ బడ్జెట్లో కేటాయించాలని ఈ నెల 09వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లలకు కలెక్టరెట్ల ముందు నిరాహార దీక్షలు చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని ప్ర.కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ప్రకటించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

**(కరీంనగర్)**

ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన క్రీడని మరియు క్రీడ ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తితో పాటు ఏకాగ్రత అభివృద్ధి చెందుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం లభించడం జరుగుతుందని వారు తెలిపారుల. క్రీడల యొక్క ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పోటీలను నిర్వహించడం జరుగుతుందని మరియు వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు సైతం ఎంపిక చేస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి డి.సుదీక్ష 9వ తరగతి, కె.లిశిత అక్షయ, 8వ తరగతి, జి.శ్రీహరినాథ్,8వ తరగతి, డి.శ్రి నిత్య , 4వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని వారు చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అసమాన ప్రతిభను కొనసాగించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం:సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



(నాగర్‌కర్నూల్)

నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని, నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటిదేనని, జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారని ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ లోని గచ్చుబాయి రోడ్డులో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే క్రమంలో మిత్ర ఫౌండేషన్ టీం సుంకిరెడ్డికి శాలువాతో సత్కరించి నేతాజీ చరిత్ర పుస్తకాన్ని ఆయనకు బహుకరించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం పనిచేయాలని, సమాజం హితం కోసం తమ వంతు కృషి చేయాలనీ సుంకిరెడ్డి అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం మిత్ర ఫౌండేషన్ జరిగే కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సహకా రం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ప్రహల్లాద్, కరెంట్ రాజు, మిత్ర సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..



(జనగామ)

జనగామ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బచ్చన్నపేట మండల కేంద్ర పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్‌ను సందర్శించి కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు గుడ్లను నీటిలో వేసి వాటి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. పాఠశాల ప్రాంగణాన్ని ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వివరాలను ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి ఉదయం అల్పాహారం ఏం ఇచ్చారు, ఎలా ఉందని ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ గీతలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉన్న 5 మంది ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారు? : సిపిఎం



(యాదాద్రి భువనగిరి)

జిల్లాలో ఉన్న మౌలిక సమస్యలపై బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడకుండా జిల్లాలో ఉన్న 5 మంది ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రశ్నించారు. యాదాద్రి పట్టణంలోని సుందరయ్య భవన్ లో మీడియాతో మాట్లాడారు. 5 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఉండి సాగునీరు ప్రాజెక్టులు పూర్తి చేయించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. శివన్నగూడెం, శామీర్ పేట, గంధమల్ల, బస్వాపురం ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఈ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయిస్తే మునుగోడు, నారాయణ పురం, బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, తుర్కపల్లి వంటి మండలాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు.

మూసీని చేయాల్సింది సుందరీకరణ కాదు.. శుద్దీకరణ చేయాలన్నారు. మూసీ నుండి 1400 మిలియన్ లీటర్ల వ్యర్థాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రవహించడం వల్ల జిల్లా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల వాణిని ఈ జిల్లాల ఎమ్మెల్యేలు బడ్జెట్ సమావేశాల్లో వినిపించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13న ముఖ్యమంత్రి నిర్వహించే మూసీ బాధితులతో నిర్వహించే సమావేశానికి సిపిఎం పార్టీ ప్రతినిధులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,దాసరి పాండు, బొలగాని జయరాములు తదితరులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం..

## మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ



(నల్గొండ)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. డిండి ఎక్స్ రోడ్ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ ఆధ్వర్యంలో భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధి, పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు మున్సిపాలిటీ చేపట్టే ప్రత్యేక పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

అనంతరం పట్టణాభివృద్ధికి మనసా, వాచా, కర్మణా కృషి చేస్తానని అధికారులతో, నాయకులతో కలిసి ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్ బిజిలి అంకులమ్మ, నాయకులు పున్న వెంకటేశ్వర్లు, నజీర్ అహ్మద్, కౌన్సిలర్ గుండాల అంజయ్య, జానీ, సెవ్యనాయక్, పట్టణ మహిళా అధ్యక్షురాలు జాగృతి పాల్గొన్నారు.

వీరితో పాటు సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ గౌడ్, ఏఈ రాజు, మేనేజర్ అర్చన, రెవెన్యూ ఆఫీసర్ సరిత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శక్రు నాయక్, వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన..



(నల్గొండ)

నేరేడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. NREGS పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. గ్రామ సర్పంచ్ పంబాల స్వాతి ముత్యం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మహిళా సంఘంబంధం అధ్యక్షురాలు కర్రకంటి సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల సమావేశాలు, స్వయం సహాయక సంఘాలు చేపట్టే పలు కార్యక్రమాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం అంజనేయులు, మండల కాంగ్రెస్ నాయకులు ఇప్ప బస్వారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య, పలుగుతండా సర్పంచ్ లక్ష్మి ఛత్రునాయక్, ఇప్ప లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ పంబాల పాపయ్య, కుంభం రామకృష్ణ, నాగటి హరీష్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, జిల్లా లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక..



(భూపాలపల్లి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎస్ఆర్ మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ తో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, డ్రైనేజీలు, కాలనీలు, ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ సౌకర్యాలు, డ్రైనేజీ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, మిడిల్ పోల్స్ అవసరం వంటి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. అవసరమైన చోట మీటర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల చదువు, హాస్టల్ సౌకర్యాలు, ప్రజల ఆరోగ్య పరిస్థితులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత.. : కలెక్టర్



(ఆసిఫాబాద్)

పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమీకృత కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్నితగ్గించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్లే పారిశుధ్యం లోపించడమే కాకుండా పర్యావరణం పై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. ప్రజలు బాధ్యతగా తీసుకుని చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్, గ్రామ పంచాయతీ చెత్త కుండీలో..చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ దత్తారావు, ఆర్డీవో లోకేశ్వరరావు, డీడబ్ల్యూఓ భాస్కర్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, హార్టికల్చర్ అధికారి నదీమ్, వెటర్నరీ అధికారి సురేష్, మత్స్యశాఖ అధికారి సాంబశివరావు తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్థలాన్ని అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి స్థల పత్రాల అందజేత.. కోటి 40 లక్షలతో భవన నిర్మాణం



హనుమకొండ

32 వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోట లోని అర్బన్ హెల్త్ సెంటర్ కు నూతన భవన నిర్మాణానికై ప్రభుత్వ స్థలాన్ని నగర కార్పొరేషన్ కి ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖిల వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సంబంధిత పత్రాలను కార్పొరేటర్ కు అందజేత ఈ సందర్భంగా 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళి గారి సహకారంతో కోటి 40 లక్షల రూపాయల తోటి అత్యా ఆధునిక భవన నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది. గతంలో 2005లో పల్లం రవి గారు కార్పొరేటర్ ఉన్నప్పుడు ఆరోజు అర్బన్ హెల్త్ సెంటర్ సాంక్షన్ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగింది ఈ రోజు వరకు అదే ఇక్కడ ప్రజలకు ఉపయోగపడుతుంది . ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అత్యధిక భవనాన్ని నిర్మాణం కోసం బీరన్న కుంటలో నిర్మాణం చేపట్టబోతున్నాము. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులకు 32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి గారు ధన్యవాదాలు తెలియజేశారు. నిరుపేద ప్రజలకు ఇది చాలా ఉపయోగపడుతుందని వారు అన్నారు.

# భద్రకాళి దేవస్థానం ధర్మకర్తగా సిరివోలు శ్రీధర్ రావు ప్రమాణ స్వీకారం



వరంగల్

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం ధర్మకర్తగా సిరివోలు శ్రీధర్ రావుతో దేవాలయ సహాయ కమీషనర్ ఓ కార్యనిర్వహణాధికారి రామల సునీత ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు తొనుపు నూరి వీరన్న, కటకం రాము లు, మయూరి రామేశ్వర రావు, అనంతుల శ్రీనివాస్, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి. కాంతికుమార్, హరినాథ్ తదితర సిబ్బంది మరియు బంధుమిత్రులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డా॥ శివసుబ్రహ్మణ్యమ్ దుశ్శాలువతో సత్కరించారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

## సుల్తానాబాద్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



పెద్దపల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ నీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం నిర్వహించిన ర్యాలీ నీ బిరుదు కృష్ణ ప్రారంభించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వార్డుల వారిగా పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైల్స్ పూర్తి చేయడం, సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా నీటి ఎద్దడి సమస్యలు పరిష్కరించుటకు, అమృత్ పైప్ లైన్లు పూర్తి చేయుట, చెరువులలో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించుట, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరచుట, ఇంటి పన్నుల వసూలు తో పాటు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాల ను పాలకవర్గం, సిబ్బందిచే అందరం కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు... ఇందులో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు, మహిళా సంఘాల మహిళలు, విద్యార్థులు, మునిసిపల్ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు,

# హెగ్డోలీ గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి భూమి పూజ



నిజామాబాద్

పోతంగల్ మండలంలోని హెగ్డోలీ గ్రామంలో ఈరోజున డ్వాక్రా పొదుపు మహిళ సంఘాల భవనం కోసం గ్రామ సర్పంచ్‌తో పాటు స్థానిక రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు కలిసి భూమి పూజ చేశారు. ఈ భవనం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ ఆర్ నాగరాజు అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గ్రామాలలో భవనాలు కొరకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు..

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు కు డ్వాక్రా పొదుపు మహిళ సంఘాల భవనం నిర్మాణం కు నిధులను మంజూరు చేసినందుకు మహిళా సంఘాల కమిటీ సభ్యుల తరఫున గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ సాయిలు స్థానిక సర్పంచ్ ఆర్ నాగరాజు ఉపసర్పంచ్ నాగం సంజు సెక్రెటరీ జగదీష్ మహిళా సంఘం ఏ ఎం అధ్యక్షురాలు సుస్మిత పుష్పాల అభిషేక్ సి సి ఐ కె పి రమేష్ సి ఎ వెంకటలక్ష్మి పరమేష్ గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గాన్ని సన్మానించిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి..



పెద్దపల్లి

సుల్తానాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గాన్ని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, సుల్తానాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు, నూతనంగా ఎన్నికైన చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , వైస్ చైర్మన్ అంతటి పుష్పలత తో పాటు కౌన్సిలర్ల కు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అలాగే మున్సిపల్ కమిషనర్ రమేష్ ను సన్మానించారు... అనంతరం నరేందర్ రెడ్డిని చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు.

# సినిమా




## సాంప్రదాయిని సుప్పిని సుద్దిపూసని ఓ మంచి చిత్రం

శివాజీ, లయ మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో శివాజీ మాట్లాడుతూ మన దేశంలో వినోదం అనగానే సినిమానే గుర్తుకొస్తుందన్నారు.

ఈటీవీ విన్ నుంచి సినిమా వస్తుందంటే ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అవుతుంది. వారికి మరింత వినోదం ఇవ్వడం కోసం ఈటీవీ విన్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.499కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్, ఎంపిక చేసిన మల్టీప్లెక్స్‌ల్లో రూ.799కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్ అందించాలని నిర్ణయించుకుంది. సినిమా అందరికీ చేరువకావాలనే ఈ ఆఫర్‌ను 'ఈటీవీ విన్' బిజినెస్ హెడ్ సాయికృష్ణ ప్రకటించారు. సినిమా థియేటర్‌లలో పాప్‌కార్న్ అనేది చాలా పెద్ద ఇష్యూ.. దాన్ని ఈటీవీ విన్ సెట్ చేసేసింది. ఈ సినిమా కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. కుటుంబసమేతంగా చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. నేను ఈ సినిమాకు ఖర్చు పెట్టాల్సింది అంతా కూడా స్క్రీన్ మీదే పెట్టాను. ఒక్కోసారి టీచర్‌లా ప్రవర్తించాను. అలా ఉండడానికి కారణం.. ఒక గొప్ప సంస్థ నన్ను నమ్మి నాకు ఓ బాధ్యత ఇచ్చినప్పుడు వాళ్లకు మంచి అవుట్‌పుట్ ఇవ్వాలి. అందుకే ఈ సినిమాకు మరింత కష్టపడి వర్క్ చేశాను. వాళ్లకు మాట ఇచ్చినట్లు మంచి చిత్రం తీశాను. ఈ ఆఫర్‌ను మాత్రం అందరూ గుర్తుపెట్టుకోండి అని అన్నారు.

## కమల్, రజనీల మూవీపై సర్వత్రా ఆసక్తి



46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షూట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట్ షూటింగ్‌లో చేరనునున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80స్, 90స్‌లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెల్సన్, రాజీవ్ మీనన్ ఇప్పటికే ప్రోమోను ఇదే పద్దతిలో షూట్ చేయాలనుకున్నా.. టైం తక్కువగా ఉండటం వల్ల డిజిటల్ మెథడ్‌లో ప్రోమోను తెరకెక్కించారని ఇన్‌సైడ్ టాక్. మల్టీస్టారర్ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేయగా.. గ్లింప్స్‌లో కమల్-రజనీ ఇద్దరూ ఎవరు స్టైల్‌లో వారు కనిపిస్తూ.. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలతో ఒకరినొకరు డామినేట్ చేసుకునేలా కనిపిస్తూ సందడి చేస్తున్నారు.

## పెద్ది రైరై రారా పాటకు భారీగా లైక్స్




పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినీమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి.అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.

## మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమీ అవార్డు




మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఎ÷-టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు....

## యశ్ టాక్సిస్ జూన్‌కి వాయిదా

యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియూరా కనిపించ నుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.



# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో ప్రవేశపెడుతుంది అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన



**శేరిలింగంపల్లి**

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో ప్రవేశపెడుతుంది అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన. ఈ ప్రదర్శన 2026 మార్చి 15 వరకు జరుగుతుంది. ఈ ప్రదర్శనలో బంగారం,వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో, అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్య అతిథులు మలబార్ కస్టమర్స్,మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ టీం మెంబెర్స్,ఉన్నత అధికారులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం మైన్ ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు,వివాహ మరియు పార్టీ సంబరాల కోసం,"ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రేష్యో"జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్"హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు,"డివైన" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన చందానగర్ లో 07 మార్చి నుండి 15 మార్చి 2026 వరకు నిర్వహించబడుతుంది.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ళ బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ళ విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ (హెచ్ యు ఐ డి) హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ,నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

# కళ్యాణదుర్గం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎస్.కళ్యాణ చక్రవర్తి



**అనంతపురం)**

కళ్యాణదుర్గం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా కళ్యాణ చక్రవర్తి బాధ్యతలు స్వీకరించారు గత ఈ ఈ రాజశేఖర్ బదిలీపై వెళ్లడంతో అనంతపురం ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్ కళ్యాణి చక్రవర్తిని కళ్యాణదుర్గం విద్యుత్ శాఖ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు అప్పగించారు ఈయన రాకతో ఉద్యోగులు ఇంజనీర్లు సంతోషంతో శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ కళ్యాణ చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించడానికి మరియు ఉద్యోగుల బాగోగులను చూడడానికి ప్రతి రోజు కూడా అందరికీ అందుబాటులో ఉండి సేవలు చేస్తానని ఎస్ కళ్యాణం చక్రవర్తి మీడియాకు తెలియజేశారు విద్యుత్ ఉద్యోగులు యూనియన్ నాయకులు నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ కళ్యాణ చక్రవర్తిని కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలి..

**మంచిర్యాల**

మందమర్రి ఏరియా డివిజన్లలో ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ సెక్యూరిటీ విభాగంలో 213 మంది గత పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని గత కాంట్రాక్ట్ అయినటువంటి విపి వర్గీస్ సెక్యూరిటీ టెండర్ ముగిసిందని దీనితో ప్రవేట్ సెక్యూరిటీ డ్యూటీలను నిలుపుదల చేశారని కొత్త టెండర్ రావడం జరిగింది కానీ ఇంకా అమలు చేయకపోవడంతో 213 మంది సెక్యూరిటీగాడ్స్ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చొరవ తీసుకొని కొత్తగా వచ్చిన టెండర్ ను వెంటనే అమలు చేసి సెక్యూరిటీ గార్డుల విధులను త్వరగా ప్రారంభించి విధుల్లోకి తీసుకోవాలని పాత టెండర్ ఉన్న




విధంగానే 126 పోస్టులను కొనసాగించే విధంగా చొరవ తీసుకోవాలని పోస్టులు తగ్గించిన ఎడల 213 మందికి డ్యూటీలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మందమర్రి,బెల్లంపల్లి,ఆర్కేపి ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

## అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయి కిరణ్



**పెద్దపల్లి**

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని యువ నాయకుడు, సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ అన్నారు, రేగడి మద్దికుంట హైస్కూల్లో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ కోదాటి సాయికిరణ్ మాట్లాడుతూ ఇప్పుడున్న రోజులలో ప్రవేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి ఉన్నత భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ పాఠశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే సుల్తానాబాద్ మండలం లో నిరుపేదలకి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంల గానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు దాతల సహకారంతోమా సొంత డబ్బులతోటి పరీక్ష ప్యాడ్లు అందించడం జరుగుతుందని తెలిపారు, నేడు సుల్తానాబాద్ లోని ఎం జె బి ఎస్ గర్ల్స్ రెసిడెన్షియల్ మరియు మండలంలోని నారాయణపూర్ హై స్కూల్ , రేగడి మద్దికుంట హై స్కూల్ , కనుకుల హై స్కూల్ , తొగర్రాయి హై స్కూల్ లలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం జరిగినది, ఈ కార్యక్రమం లో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, శ్రీ ఆంజనేయ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆరె సతీష్,దాడి తిరుపతి ఫౌండేషన్ సభ్యులు దేవసాని సన్నీ,గంగిశెట్టి ఆంజనేయులు,రమేష్, ప్రధానోపాధ్యాయులు. దూడం సురేష్,శ్రీగిరి తిరుపతి,స్వప్న,శ్రీనివాస్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం..

**(సిరిసిల్ల)**

రాజన్న సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మండలం దుమాల అక్కపెల్లి బుగ్గ రాజేశ్వర తండా గ్రామాల మీదుగా మరిమడ్ల వరకు సిరిసిల్ల టీజీఎస్ ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ప్రతిరోజు సిరిసిల్ల ఆర్టీసీ డిపో నుంచి ఉదయం 6:00 గంటలకు బయలుదేరుతుందని మరిమడ్లకు ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుందని అక్కడినుంచి మళ్లీ తిరుగు ప్రయాణమై సిరిసిల్ల పాత బస్టాండ్‌కు సాయంత్రం 4:30 గంటలకు చేరుకుంటుందని మళ్లీ 4:30 గంటలకు బయలుదేరి దుమాల అక్కపెల్లి బుగ్గ తండా మీదుగా మరిమడ్లకు చేరుకుంటుందని మరిమడ్ల నుండి తిరిగి డిపోకు రాత్రి చేరుకుంటుందని సిరిసిల్ల డిపో ఎస్టిఐ వర్జా నాయక్ తెలిపారు.

మా గ్రామానికి బస్సు రావడం చాలా సంతోషంగా ఉందని బస్సు రావడానికి కృషి చేసిన రోడ్డు రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు , సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బస్సుకు ఆర్టీసీ బస్సుకు కొబ్బరి ఆకులతో రంగు రంగు పూలతో అలంకరించి టెంకాయలు కొట్టి బస్సును ప్రారంభించారు.




ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సోమారపు శరవిందు మాదాసు స్రవంతి బాబు, అజ్మీర తిరుపతి నాయక్ ,ఉప సర్పంచ్ లు గుర్రం విశాల్, మందాటి బాబు యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎవరికి జంగా అంజిరెడ్డి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోగురి ప్రదీప్ రెడ్డి, భూమిరెడ్డి మందాటి దేవేందర్ యాదవ్ మొగుళ్ళ మధు యాదవ్ కర్రోళ్ల రాజు మొగుళ్ళ గోపాల్ బట్టు రాజు నిమ్మల చందు రామిళ్ళ బాబు గుర్రపు సాయి కోరుకుంట్ల దావీద్ దండు లక్ష్మీనారాయణ జంపల్లి నరేష్‌లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనశైలి పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**(హనుమకొండ)**

వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భద్రకాళి ట్యాంక్ బండ్ వద్ద వాకథాన్ నిర్వహించి ఊబకాయం ప్రమాదాలు, ఆరోగ్యకర జీవనశైలి , క్రమమైన శారీరక వ్యాయామం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ వాకథాన్‌కు మెడికవర్ హాస్పిటల్ నిపుణులు డాక్టర్ సంతోష్ మోదాని (సీనియర్ కార్డియాలజిస్ట్), డాక్టర్ అభిజాన్ (పల్మనాలజిస్ట్), డాక్టర్ అరుణ్ కుమార్ (ఫిజీషియన్) తదితర వైద్య బృందం నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఊబకాయం పెరుగుతున్న సమస్యగా మారుతున్నదని, దీని వల్ల గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు, శ్వాసకోశ సమస్యలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా




వ్యాయామం చేయడం, సమయానుకూలంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షల తరువాతే రైతులు ఎరువులు వాడాలి




**(నాగర్‌కర్నూల్)**

రైతులు తమ వ్యవసాయ పొలాల్లో భూసార పరీక్షల ఫలితాల తరువాతే ఎరువులను వాడాలని కొల్లాపూర్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ అన్నారు. కొల్లాపూర్ మండలంలోని అమరగిరి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు భూసారా పరీక్ష ఫలితాల అదారంగా ఎరువులను ఎలా సమతుల్యంగా వినియోగించాలో ఆయన వివరించారు. విచ్చల విడిగా ఇష్టం వచ్చినట్లుగా, రసాయన ఎరువులు వాడకుండా భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగానే రైతులు ఎరువులు వేసుకోవాలనీ ఆయన చెప్పారు.

పంటకు కావాల్సిన మోతాదు కంటే అధిక మొత్తం లో ఎరువులు వేసినట్లుయితే సూక్ష్మదాతు లోపాలు అధికమవుతాయి. భూసారా పరీక్షల వల్ల ఏ పోషకాలు ఎంత మోతాదులో వేయాలో తెలుస్తుందనీ ఆమె స్పష్టం చేశారు. రైతులకు భూసారా పరీక్షలు ఎలా చేయాలో డెమో ద్వారా అవగాహన ఆయన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి : ఎమ్మెల్యే

**(సంగారెడ్డి)**

రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని ఆ తర్వాత అందరూ కలిసికట్టుగా అభివృద్ధి కోసం కృషి చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. కంది మండలం చిమ్నాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ విభేదాలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, వారి ఆశలు నెరవేర్చడం మన బాధ్యత అని పేర్కొన్నారు. నూతన పంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

అలాగే గ్రామంలో స్కూల్ భవన నిర్మాణానికి కూడా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు కలసికట్టుగా పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ



సర్పంచ్ కృష్ణ గౌడ్, కంది సర్పంచ్ శ్రీరామ్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచేందర్ నాయక్, ఆంజనేయులు, ఉప సర్పంచ్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్ ,సుధీర్ రెడ్డి ,సాయిగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా రైతు మేళా




**(హైదరాబాద్)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 8,9 తేదీల్లో మెగా రైతు మేళానునిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వెల్లడించారు. మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయంలో రైతు మేళాను విజయవంతం చేయాలని కోరారు. మహిళా రైతుల సాధికారిత లక్ష్యంగా నిర్వహించనున్న ఈ మేళకు సుమారు 8 నుంచి 10 వేల మంది మహిళా రైతులు హాజరవుతున్నారని వివరించారు. రెండు రోజుల మెగా మహిళా రైతు మేళాలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లు, వాటి పరిష్కారాల పై శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధి లోని సెర్ప్‌కు చెందిన సుమారు మూడు వేల మంది మహిళా రైతులు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారన్నారు. వివిధ ఆధునిక సాంకేతిక అంశాలపై సుమారు 70 నుంచి 80 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల వచ్చే దుష్ప్రభావాలు, మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాల సాగు వంటి అంశాలపై విశ్వవిద్యాలయం విద్యార్థిని, విద్యార్థులచే ఆటా, పాట కార్యక్రమాలుంటాయని తెలిపారు.

# మహిళా సంఘాల బలోపేతానికే శిక్షణ..

**(రంగారెడ్డి)**

సదాశివ నగర్ మండలంలోని స్వయం సహాయక సంఘాల బలోపేతానికి శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక రైతు వేదికలో మండల సమైక్య అధ్యక్షురాలు బాలం బాయ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ శిక్షణ కార్యక్రమానికి సీనియర్ కమ్యూనిటీ బేసిక్ రిసోర్స్ పర్సన్ సీఆర్పీ శారద సప్న పాల్గొని శిక్షణ ఇవ్వడం జరిగింది. స్వయం సహాయక సంఘాల్లో ప్రతి నెల పొదుపులు అప్పులు బ్యాంకు రుణాలు శ్రీనిధి అప్పులు తీసుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోవాలని అంశాలపై సుదీర్ఘంగా చెప్పారు.

గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల్లో కట్టుబాట్లపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామ సంఘాల్లో పాలకవర్గ సభ్యుల విధులు బాధ్యతలపై వివరించారు. కోటి మంది మహిళలను కోటేశ్వర్లు చేయాలని ఉద్దేశంతో గ్రామాల్లోని మహిళలందరినీ సంఘాలలో చేర్పించాలని వివరించడం జరిగింది. అనంతరం ఏపిఎం ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాపకముగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జూన్ 2వ తారీకు వరకు విద్యా వైద్య వ్యవసాయ క్రీడలు యువతకు నైపుణ్యత




కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు.

గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల సభ్యులందరూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సభ్యులందరూ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుండాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు బలం భాయ్ సీసీలు అంజా గౌడ్, అంజయ్య, రాజు, ప్రతాప్, భూమయ్య, అకౌంటెంట్ రమేష్ పాల్గొనడం జరిగింది.

# ఇన్ సర్వీస్ అభ్యర్థులకు ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**(భూపాలపల్లి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రభుత్వ ఐటీఐలో 2025--2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం ఇన్ సర్వీస్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి. చంద్ర మోహన్ ఒక ప్రకటన లో తెలిపారు.



ప్రవేశాల కోసం ఇన్ సర్వీస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రభుత్వ ఐటీఐ, కాటారం కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు సంబంధిత పత్రాలతో పాటు తమ ఉద్యోగ వివరాలు, ఈఎస్ఐ, పీఎఫ్ సంబంధిత వివరాలను కూడా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

దరఖాస్తుల సమర్పణకు చివరి తేది మార్చి 15, 2026గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు సమర్పించేటప్పుడు సంబంధిత రిజిస్టర్, డిపార్ట్‌మెంట్ హెడ్ సర్టిఫికేట్, సర్వీస్ రికార్డ్ వంటి పత్రాలను తప్పనిసరిగా జత చేయాలని సూచించారు. ఇన్ సర్వీస్ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publica ons, Printed and Published from Sri Muktheswara Publica ons, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasak@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.